# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 8 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై పిటిషన్



హైదరాబాద్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహప్రతిష్టాపన అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ జూలూరు గౌరిశంకర్ హైకోర్టును కోరారు. తెలంగాణ తల్లి విగ్రహరూపంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిల్ దాఖలు చేశారు. విగ్రహం మార్చడం ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్న గౌరి శంకర్ ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను ప్రభుత్వం అధికారికంగా డిసెంబర్ 9న ఆవిష్కరించింది.



## తెలంగాణలో మార్పు
# బీజేపీకే సాధ్యం

- రేవంత్‌రెడ్డిది గారడీల పాలన
- అబద్ధాలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- అప్పులతో ప్రభుత్వాలు నడపడం సరికాదు
- తెలంగాణకు మోదీ 1.60 లక్షల కోట్లు ఇచ్చారు
- 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం..
- తెలంగాణలోనూ విజయం సాధిస్తాం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

> రైతుభరోసా, రూ.4 వేల ఆసరా పింఛన్లు, కౌలు రైతులకు సాయం, రుణమాఫీ, ఆటో డ్రైవర్‌కు రూ.12వేలు, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, కల్యా ణలక్ష్మి తులం బంగారం.. ఇలా ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోనూ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.
>
> - బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**హైదరాబాద్/రంగారెడ్డి, డిసెంబర్ 7:** అబద్ధాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేయలేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును చూశారని.. భవిష్యత్‌లో బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఈ విషయాన్ని చెప్తున్నాయని స్పష్టంచేశారు. తెలంగాణలో మార్పు కేవలం బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఏడాది పాలనలోని వైఫల్యాలను ఎత్తిచూపేలా బీజేపీ ఆధ్వర్యంలో '6 అబద్ధాలు 66 మోసాలు' పేరుతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరు కాగా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న మోసాలను ఎత్తిచూపేందుకు బీజేపీ నడుం బిగించిదన్నారు. రేవంత్ ప్రభుత్వంపై బీజేపీ నాయకులు చేస్తోన్న పోరాటాన్ని అభినందించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని మండిపడ్డారు. రైతుభరోసా, రూ.4 వేల ఆసరా పింఛన్లు, కౌలు రైతులకు సాయం, రుణమాఫీ, ఆటో డ్రైవర్‌కు రూ.12వేలు, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, కల్యా ణలక్ష్మి తులం బంగారం.. ఇలా ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోనూ – మిగతా 2వ పేజీలో



# సన్నాలే సరి

## ప్రభుత్వమే కొంటుంది.. అన్నదాతలకు నిశ్చింత

- కేసీఆర్ పాలనలో నల్లగొండకు అన్యాయం
- ఎవరు అడ్డుకున్నా మూసీ ప్రక్షాళన ఆగదు
- సంక్రాంతి తరువాత రైతుభరోసా..
- అప్పుడు బీఆర్ఎస్ నేతల గుండెలు గుబేలే!
- నల్లగొండలో ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- గెలిస్తే పాలిస్తాం.. ఓడితే ఫాంహౌస్‌లో పడుకుంటామన్న ధోరణి కేసీఆర్‌కు మంచిది కాదు

> జేపీ నడ్డా వాస్తవాలను తెలుసుకోకుండా తెలంగాణ గడ్డపై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదు. హరీశ్ మాటలనే కిషన్‌రెడ్డి, ఈటెల కాపీ కొడుతున్నారు. దొంగల సోపతి బట్టి దొంగల బండి ఎక్కితే తగ్గేది మీ గౌరవమే.
>
> - సీఎం రేవంత్‌రెడ్డి

**నల్లగొండ, డిసెంబర్ 7:** 'పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నల్లగొండ జిల్లాకు అన్నిరంగాల్లో తీరని అన్యాయం జరిగింది. సాగునీటి ప్రాజెక్టుల పూర్తిలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యహరించింది. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం' అని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టంచేశారు. జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగు నీటితోపాటు 500 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో చేపట్టిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టుతోపాటు లక్ష ఎకరాలకు సాగునీరందించేలా రూపొందించిన బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టును సైతం పూర్తి చేయకుండా కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు, దామరచర్ల మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ రెండో యూనిట్‌లో విద్యుదుత్పత్తిని గ్రిడ్‌కు అనుసంధానం చేసిన అనంతరం నల్లగొండలోని గంధవారిగూడెంలో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడే రాజీవ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలోకంటే కేసీఆర్ ప్రభుత్వంలోనే నల్లగొండ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆక్షేపించారు. నల్లగొండలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని, కృష్ణానది నీటితో జిల్లాను సస్య శ్యామలంగా మారుస్తామన్నారు. వరి వేసుకుంటే ఉరివేసుకున్నట్టేనని కేసీఆర్ అన్నార ని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వరి రైతులను వెన్నుతట్టి – మిగతా 2వ పేజీలో



## చెరువులోకి కారు.. ఐదుగురు జలసమాధి

- ప్రాణాలతో బయటపడిన మరో యువకుడు
- భూదాన్ పోచంపల్లి జలాల్పురం వద్ద ఘటన
- మృతులు ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారు

**జనగామ, డిసెంబర్ 7:** కల్లు కోసం వెళ్లిన యువకుల కారు ప్రమాదవశాత్తు చెరువులోకి దూసుకెళ్లడంతో ఐదుగురు జలసమాధి అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ శివారులో ఈ ఘటన చోటు చేసుకున్నది. హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, వినయ్, బాలు, మణికంఠ స్నేహితులు. వీరంతా శుక్రవారం అర్ధరాత్రి కారులో బయటికి వచ్చి మద్యం తాగారు. తెల్లవారుజామున ఈత కల్లు కోసం పోచంపల్లికి బయలుదేరారు. వారికి ఆకలివేయగా చుట్టుప క్కల ఏమీ లేకపోవడంతో రంగారెడ్డి జిల్లా కొత్తగూడెంకు వెళ్లారు. మళ్లీ పోచంపల్లికి వస్తుండగా మార్గమధ్యం లో జలాల్పురం చెరువు కట్టపై ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి చెరువు లోకి దూసుకెళ్లింది. కారులోని మణికంఠ ఒక్కరే కారు అద్దాలు పగుల గొట్టుకొని బయటపడగా.. మిగతా వారు జలసమాధి అయ్యారు. స్థానికులు గమనించి 100కు డయల్ చేయ గా పోలీసులు అక్కడికి – 2వ పేజీలో

# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రండి

- మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన పొన్నం
- ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి పిలుపు.. గంటపాటు అక్కడే
- కేసీఆర్ కోరడంతో భోంచేశా.. ఆప్యాయంగా మాట్లాడారు:మంత్రి



**మర్కుక్, హైదరాబాద్, డిసెంబరు 7:** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. సోమవారం జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేయాలంటూ కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇందుకు ఆయన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి వెంట ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, ఇతర అధికారులు ఉన్నారు. మంత్రి, అధికారులు గంటపాటు ఫామ్‌హౌసలోనే ఉన్నారు. అనంతరం పొన్నం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలకు రావాలంటూ ప్రభుత్వం తరఫున విపక్షనేత కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. తెలంగాణ సమాజంలోని పరస్పర గౌరవం అనే భావనకు పెద్దపీట వేస్తూ, అలాగే తెలంగాణ సమాజాన్నంతా వేడుకలో భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్‌కు ఆహ్వానం పలికామని వివరించారు. కేసీఆర్ తమతో చాలా ఆప్యాయంగా మాట్లాడారని చెప్పారు. భోజనం సమయానికి ఫామ్‌హౌసకు వెళ్లామని.. తప్పకుండా భోజనం చేయాలని తమను ఆయన కోరడంతో భోజనం చేశామని వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్ఎస్ నాయకులు పలు విమర్శలు చేస్తున్నారంటూ విలేకరులు ప్రశ్నించగా.. పొన్నం సమాధానం ఇస్తూ రాజకీయంగా ఇలాంటివి బయట మాట్లాడుకోవడం సహజం అని, కేసీఆర్‌తో భేటీ సందర్భంగా ఈ విషయం తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు.

### గవర్నర్, కేంద్రమంత్రిని ఆహ్వానించిన పొన్నం

ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనా లంటూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి శనివారం రాజ్‌భవన్లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్ దిల్ కుశా అతిథి గృహంలో కలుసుకున్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని, రావాలని కిషన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు.



## కాంగ్రెస్ అంటే కమిట్‌మెంట్

- ఇచ్చిన మాట తప్పకుండా అమలుచేస్తాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- టెక్స్‌టైల్ పార్కు నిర్వాసితులకు
- ఇళ్ల పట్టాలు పంపిణీ

**వరంగల్(జనగామ), డిసెంబర్ 7:** కాంగ్రెస్ అంటే కమిట్ మెంట్ అని, ఇచ్చిన మాట తప్ప కుండా అమలుచేసి తీరుతామని ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శు క్రవారం ఆయన వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ భవనం, వెటర్నరీ ఆస్పత్రి నిర్మాణం, మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్‌లో రోడ్లు, మంచినీటి సరఫరా వంటి పనులకు శం కుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అనేక పనులు నత్తనడకన సాగాయని, ఏండ్లకేండ్లుగా పెండింగ్‌లో ఎన్నో పనులను తాము ఏడాదిలో పూర్తిచేశామని చెప్పారు. టెక్స్‌టైల్ పార్కులో డ్రైనేజీ సమస్య ఉండేదని, గతంలో వరదలు కూడా వచ్చా యని, ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్య, వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేస్తూనే.. మరోవైపు నిర్వాసి తులకు న్యాయం చేసేందుకు పూనుకున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవతో తక్కువ సమయంలోనే ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. 50 గజాల స్థలం ఉన్న నిర్వాసితులకు 25 గజాలు అదనంగా కేటాయించినట్లు తెలిపారు. ఏడాదిలోనే ఆరు గ్యారెంటీలను పట్టాలెక్కిస్తే.. ప్రతిపక్షాలు ఓర్వలేక విషం చిమ్ముతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 8 డిసెంబర్, 2024

# ప్రజల కోసమే పని చేస్తాం

## అన్ని వర్గాలు కాంగ్రెస్ చేతిలో మోసపోయాయి
## లగచర్లలో భూసేకరణ రద్దు చేసేవరకు పోరాడుతాం: కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 7:** అధికారంలో ఉన్నా.. లేకున్నా తాము ప్రజల కోసమే పనిచేస్తామని బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ పొందించిన షార్ట్ ఫిల్మ్, పాటను శనివారం విడుదల చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిన అవినీతిపై చేసిన పోరాటానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం హామీలను నిలబెట్టుకోలేక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నదన్నారు. సమాజంలోని ప్రతి వర్గం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి గురైందని విమర్శించారు. రసమయి నిర్మించిన నమ్మి నానపోస్తే అనే షార్ట్ ప్రస్తుత తెలంగాణ పరిస్థితులకు అద్దం పట్టేలా ఉందన్నారు. లగచర్లలో భూసేకరణ రద్దయ్యే దాకా తమ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. వికారాబాద్ ఎస్పీతో టెలిఫోన్‌లో మాట్లాడి బాధితులపై పెట్టిన అక్రమ కేసులను నిలిపివేయాలని కోరారు. తెలంగాణభవన్‌లో కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచులకు వారి సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి పదవీ విరమణ బెన్‌ఫిట్ ఇచ్చిందని.. వాటిని రేవంత్ సర్కార్ అమలు చేసేలా అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం రసమయి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయం, మోసాలను ప్రతినెలా వివిధ రూపాల్లో గుర్తు చేస్తామన్నారు.

# దివ్యాంగుల రైల్వే కన్సీజన్ సర్టిఫికెట్స్‌కై యంజియం సూపర్డెంట్‌ను కలసిన...

## నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు



**వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 07:** నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు శనివారం నాడు వరంగల్ యం జి యం సూపర్ డెంట్ డాక్టర్ కిషోర్ ని కలిసి జిల్లాలోని దివ్యాంగుల ట్రైన్ కన్సిజన్ పాసులలో ఉన్న సమస్యలను అయన కు వివరించడం జరిగింది. గతంలో డా. జయప్రకాష్ ఇచ్చిన రైల్వే కన్సిష్షన్ పాసుల ను చెల్లవని ట్రైన్ టికెట్స్ ఇవ్వడం లేదని, వేరే డాక్టర్స్ ఇచ్చిన రైల్వే కాన్సిషన్ పాస్ లు రైల్వే అధికారులు తీసుకోవడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా సూపర్ డెంట్ డా.కిషోర్ స్పందించి ఇట్టి సమస్యను పరిష్కరిస్తానని వారికీ తెలపడం జరిగింది. అనంతరం వరంగల్ జిల్లా రైల్వే స్టేషన్ లోని ట్రైన్ కన్సిజన్ పాసులకు సంబంధించిన రైల్వే అధికారిని కూడా కలిసి సమస్య ను అయన కు వివరించడం జరిగింది. తను కూడా ఈ విషయంలో స్పందించి సానుకూలంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ వ్యవస్థాపకులు అంబటి రాజేందర్ , జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి , కోశాధికారి బత్తిని రాజు , కార్యదర్శులు అబ్దుల్ షబ్బీర్, వాణి మొదలగు దివ్యాంగులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన ట్రిపుల్ఆర్ నిర్వాసితులు



**హైదరాబాద్:** హరీశ్ రావును ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హైదరాబాద్ లో కలిశారు. ట్రిపుల్ ఆర్ విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని హరీశ్ రావుకి వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్యను అసెంబ్లీలో లేవనెత్తాలని రైతులు హరీశ్ రావును కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ

## వేములవాడలో రాజన్న కోడెల విక్రయం కలకలం

**రాజన్న సిరిసిల్ల:** తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరో వివాదంలో చిక్కుకున్నారు. వేములవాడలో రాజన్న కోడెల విక్రయం కలకలం రేపుతోంది. వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయి. ఆగస్టు 12న 49 కోడెలను మంత్రి కొండా సురేఖ సిఫారసుతో వరంగల్ జిల్లాకు చెందిన రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. ఈవో మంత్రి మెప్పుకోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలు అప్పగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి 49 కోడెలను అప్పగించిన ఘటనపై విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ నాయకుల ఫిర్యాదుతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. రైతులకు రెండు నుంచి మూడు కోడెలు అప్పగించే అధికారులు మంత్రి ఇచ్చిన సిఫారసును విచారించకుండా 49 కోడెలు ఇవ్వడంతో ఆందోళనలు నెలకొన్నాయి. మంత్రి అనుచరుడు రాంబాబుపై వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

# సన్నాలే సరి





(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించిందని గుర్తుచేశారు. రైతులు సన్న ధాన్యం పండించాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో 5.12 లక్షల ఎకరాల్లో రైతులు వరి పండించి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. వరి పండించిన రైతులు గుండెలపై చేయి వేసుకొని నిశ్చితంగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొన్నదని తెలిపారు.

### నాడు పంచ పాండవుల్లా పోరాటం..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాక్కొని కాంగ్రెస్‌కు సీఎల్పీ హోదా లేకుండా చేశారని.. అయినా మొక్కవోని ధైర్యంతో ఐదుగురితో పంచపాండవుల్లా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పోరాటం చేశారని గుర్తుచేశారు. గెలిస్తే పాలిస్తాం.. ఓడితే ఫాంహౌస్‌లో పడుకుంటామన్న ధోరణి కేసీఆర్‌కు మంచిది కాదని పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ ఏనాడూ అసెంబ్లీకి రాకపోవడం శోచనీయమన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఏనాడూ తన అనుభ వాన్ని ప్రజలకోసం వినియోగించారా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలు నచ్చకపోతే ప్రశ్నించాల్సిన వ్యక్తి.. గాలిబ్యాచ్‌ను తయారుచేసి ప్రభుత్వంపై ఉసిగొలిపారని మండిపడ్డారు. తాను, వెంకట్‌రెడ్డి గత ఎన్నికల్లో ఓడిపోయిన వారమేనని.. అయినా ప్రజాక్షేత్రాన్ని వీడకుండా ఎంపీలుగా గెలిచి తెలంగాణ గళాన్ని పార్లమెంటులో వినిపించామన్నారు.

### పోటీ పరీక్ష పెట్టొందంటారా?

నీళ్లు, నియామకాలు, నిధుల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని, అయితే పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని సీఎం అన్నారు. గ్రూప్1, డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలు వద్దనడం యువతకు మంచిదా? అని నిలదీ శారు. మీ నలుగురు కుటుంబ సభ్యుల కోసం 1200 మంది త్యాగం చేశారా? లేక భవిష్యత్ తరాల కోసం త్యాగం చేశారా? కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 55,143 ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రాన్ని ప్రధాని మోదీ చూపితే నడిబజారులో తలదించుకొని క్షమాపణ చెప్తానని సవాలు విసిరారు. జేపీ నడ్డా వాస్తవాలను తెలుసుకోకుండా తెలంగాణ గడ్డపై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కేటీఆర్, హరీశ్‌రావు మాటలనే కిషన్‌రెడ్డి, ఈటెల కాపీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. దొంగల సోపతి బట్టి దొంగల బండి ఎక్కితే తగ్గేది మీ గౌరవమేనని హితవు పలికారు.

### రూ.21 వేల కోట్ల రుణమాఫీ

రాష్ట్రంలోని 25 లక్షల 50 వేలమంది రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని సీఎం అన్నా రు. ఏడాదిలో రుణమాఫీకి రూ.21 వేల కోట్లు విడుదల చేశామని స్పష్టంచేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2, 400 కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని, వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. రైతుల కరెంట్ మోటార్ల విద్యుత్ బిల్లులను మాఫీ చేసింది వైఎస్ఆర్ అని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రూ.500కే గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాయని తెలిపారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచామని గుర్తు చేశారు, పోలీసులకు విధుల్లో స్వేచ్ఛనిచ్చామని సీఎం పేర్కొన్నారు. సిసలైన ప్రజాపాలనపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### హామీలను నెరవేరుస్తాం..

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని సీఎం హామీ ఇచ్చారు. 16 లక్షల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే తొలి ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 66 వేల కోట్లు అప్పుల వడ్డీకే చెల్లించిందని తెలిపారు. విద్యావంతులైన తెలంగాణ యువత, ఆర్థికవేత్తలు ఈ విషయం లోతుగా ఆలోచించాలని సీఎం సూచించారు.

### ఫోర్త్ సిటీ నిర్మిస్తాం

శంషాబాద్‌కు సమీపంలో 50 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీని కట్టి నిర్మించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేని సీఎం చెప్పారు. ఇందులో పరిశ్రమలతో తెలంగాణ యువతకు ఉద్యోగాలిచ్చేలా అనే పరిశ్రమలను నెలకొల్పుతామని హామీనిచ్చారు. ఎవరు అడ్డుకున్నా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు అడ్డొచ్చే వారిని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే ఎల్‌బీనగర్, మహేశ్వరం, ఉప్పల్, నల్లగొండ ప్రజలు ఏకమై బీఆర్ఎస్ నేతలను తరిమికొట్టాలన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి నీటిని అనుసంధానం చేస్తామన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలో వద్దో.. అనుభవం కలిగిన కేసీఆర్ చెబితే బాగుంటుం దన్నారు. ప్రక్షాళన చేయాలో.. వద్దో పక్కనున్న ఏకలింగాన్ని అడగాలని, వద్దంటే ఆ లింగాన్ని మూసీలో ముంచాలని పరోక్షంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని విమర్శించారు.

### సంక్రాంతి తరువాత రైతు భరోసా

ఎవరెన్ని చెప్పినా రైతులు వినొద్దని సంక్రాంతి తరువాత రైతు భరోసా ఖాతాల్లో వేస్తామని ముఖ్యమంత్రి సభా వేదికగా హామీ ఇచ్చారు. రైతుబంధు వేస్తే ఇక బీఆర్ఎస్ నేతల గుండెలు గుబేలేనని వ్యాఖ్యానించారు. రైతులు సన్నధాన్యమే పండించాలని ఆ ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని హామీ ఇచ్చారు. త్వరలో రేషన్‌దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పారు.

### పవర్ ప్లాంట్‌ను గాలికొదిలేశారు..
**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి**

యాదాద్రి పవర్ ప్లాంట్‌ను గత ప్రభుత్వం మొదలుపెట్టి గాలికొదిలేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు పనులు మొదటికొచ్చాయి. గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు రద్దు చేస్తే కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరిలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి పనులను వేగవంతం చేశాం. ఏడాదిలోనే రెండు యూనిట్లు పూర్తి చేసి 800 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేశాం. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు ప్రారంభంతోపాటు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఎస్సెల్బీసీ సొరంగాన్ని సంపూర్ణంగా పూర్తి చేస్తాం. సాగునీటి ప్రాజెక్టులను కృష్ణానీటితో నింపి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం.

# తెలంగాణలో మార్పు బీజేపీకే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు.

### తెలంగాణ గుండె చప్పుడుగా మారుతాం

అప్పులతో ప్రభుత్వాలను నడపడం మంచిది కాదని, అవి ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని నడ్డా స్పష్టం చేసారు. నిరుపేద వర్గాలకు కాంగ్రెస్ అన్యాయం చేసినందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయ కులను మాయలోళ్లతో అభివర్ణించారు. రేవంత్ రెడ్డిది గారడీల పాలనగా చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ మోసాలు, రైతులు, మహి ళలు, యువకులు, కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని తాము నిర్ణయించామన్నారు. బీజేపీ తెలంగాణ గుండెచప్పుడుగా మారి ముందుకు సాగుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలను లేవనెత్తి అధికారమే లక్ష్యంగా బీజేపీ ఉద్యమాలు చేస్తుందన్నారు.

### తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు అదే గతి

కాంగ్రెస్ ఒక పరాన్నజీవి అని జేపీ నడ్డా దుయ్యబట్టారు. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిందని ఎద్దేవాచేశారు. రీజనల్ పార్టీల బలహీనతలే హస్తం పార్టీ బలమని పేర్కొన్నారు. తమిళనాడు, జార?ం డ్ రాష్ట్రాల్లో ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌ను ఒక్కసారి ప్రజ లు తిరస్కరిస్తే మళ్లీ.. ఆ పార్టీని ప్రజలు ఆదరించిన దాఖలాలు లేవని అన్నారు. 60 ఏళ్లుగా తమిళనాడులో, 30 ఏళ్లుగా గుజరాత్, ఉత్తరప్రదేశ్ , 25 ఏళ్లుగా బీహార్‌లో కాంగ్రెస్ అధికారంలోకే రాలేదన్నారు. రాను న్న రోజుల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు ఇదే గతి పట్టబోతోందన్నారు. మోదీ ప్రధాని అయ్యాక బీజేపీకి ఆదరణ పెరిగింది తప్పితే తగ్గలేదన్నారు. 2019తో పోలిస్తే 2024 ఎన్నికల్లో బీజేపీకి 5 కోట్లకు పైగా ఓట్లు పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనేక రాష్ట్రాల్లో బీజేపీ తిరిగి మళ్లీ అధికారంలో వస్తోందని, ఇప్పుడు 13 రాష్ట్రాల్లో బీజేపీ రూలింగ్‌లో ఉందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వం ఉందని చెప్పా రు. తెలంగాణలోనూ బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని నడ్డా చెప్పారు. తెలంగాణకు రూ.1.60 లక్షల కోట్లు ఇచ్చారని చెప్పారు. ఇందులో రూ.1.12 లక్షల కోట్ల గ్రాంట్లు, వరంగల్‌కు రూ.రూ.27కోట్లు, టెక్స్‌టైల్, రైల్వేకు మరో రూ.20కోట్లు, వందేభారత్ రైళ్లు, జాతీయ రహదారులు, బీబీ నగర్‌లో ఎయిమ్స్ లాంటి ప్రాజెక్టులను మోదీ మంజూరు చేశారన్నారు. బీజేపీ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తోందని, కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరిస్తోందన్నారు.

### విగ్రహాల రూపాలు మారుతున్నాయ్
**- మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**

ఒక నియంత పాలనకు చరమగీతం పాడితే, మరొక నియంత వచ్చారని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో విగ్రహాల రూపాలు మారుతున్నాయి కానీ, ప్రజల జీవితాల్లో మార్పు రావట్లేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి హస్తం గుర్తు ఉండేలా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టి, జనం నెత్తిన శఠగోపం పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక కుటుంబం దోచుకుంటే.. కాంగ్రెస్ హయాం లో డజన్ల కుటుంబాలు దోచుకుంటున్నాయని మండిపడ్డారు.

### ఆరు గ్యారెంటీలు గుర్తున్నాయా?

ఏడాదిలో ఎంతో సాధించినట్లు విజయోత్సవాలు చేసుకుం టున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆరు గ్యారెంటీలు గుర్తున్నా యా? బస్సులు లేకుండానే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం ఏంటి? రైతులకు ఏం చేశారని రైతు పండుగ పేరుతో సంబరాలు చేసుకుంటున్నారు. 420 అబద్ధాలు చెప్పి, ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గెలిచింది. ఈ ప్రభుత్వం చేసేది రాజకీయ పండగే.

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

### అరచేతిలో వైకుంఠం చూపి..

కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠాన్ని చూపించి అధికారంలోకి వచ్చింది. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, ఏడాది కాంగ్రెస్ పాలన రెండూ రెండే. ఈ ప్రభుత్వానిది దగాకోరు, స్కామ్‌ల పాలన. కాంగ్రెస్ ఏలుబడిని చూసి ఆత్మలు ఘోషిస్తున్నాయి. భవిష్యత్‌లో గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరడం ఖాయం. కాంగ్రెస్‌కు ప్రజలు చరమగీతం పాడాలి. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**- బీజేపీ సీనియర్ నేత పొంగులేటి సుధాకర్**

### కేసీఆర్, రేవంత్ కవల పిల్లలు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బీఆర్ఎస్, -కాంగ్రెస్ ఒకే తాను ముక్కలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. పాలనలో కేసీ ఆర్–, రేవంత్ రెడ్డి కవల పిల్లల్లాంటివారని అన్నారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ అవినీతి, కుటుంబ, అహంకార పాలన కొనసాగిస్తోందన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ ఎస్ కుటుంబ, అహంకార, అవినీతి పాలనతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని మండిపడ్డారు. ఏడాది పాలన గడిచినా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 100 రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 420 హామీలు గుప్పించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచిందని, ఇన్ని రోజుల్లో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదని, కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో నిజమైన మార్పు రావాలంటే బీజేపీనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై పూరించామన్నారు.

# చెరువులోకి కారు.. ఐదుగురు జలసమాధి

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని కారు ను బయటికి తీశారు. అంతకు ముందు వారు జాతీయ రహదారిపై జరిగిన ఒక ప్రమాదాన్ని చూసి అయ్యో అనుకు న్నారు. ఆ తర్వాత వారు కూడా మృత్యువాత పడ్డారు. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతులంతా పాతికేళ్ల వయస్సు లోపు వారేనని పోలీసులు గుర్తించారు. వారి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో ఎల్‌బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మహబూబ్‌నగర్ జిల్లాలో భూప్రకంపనలు

**హైదరాబాద్:** ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలో వరస భూప్రకంపనలు ప్రజలను భయపెడుతున్నాయి. తాజాగా శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో స్వల్ప స్థాయిలో భూప్రకంపనలు వచ్చాయి. జిల్లాలో రిక్టర్ స్కేలుపై 3.0 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు అధికా రులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లాలో మధ్యాహ్నం కౌకుంట్ల మండలం దాసరపల్లే కేంద్రంగా 12.15 గంటలకు భూప్రకంపనలు సంభవించాయి. భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోంచి బయటకు పరుగులుపెట్టినట్లు స్థానికులు తెలిపారు. డిసెంబర్ నాలుగో తేదీ బుధవారం నాడు ములుగు జిల్లాలో ఉద యం 5.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రకం పనలు నమోదయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మో లజీ తెలిపింది. 7:27 గంటలకు భూకంపం సంభవించడంతో నివాసితులు భయాందోళనకు గురయ్యారు.

# పోలీస్ కస్టడీకి నరేందర్ రెడ్డి

**హైదరాబాద్:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. గత నెలలో వికారాబాద్ కలెక్టర్, కొందరు రెవెన్యూ అధికా రులపై దాడికి పాల్పడ్డ లగ్గచర్ల ఘటనకు సంబంధించి పట్నం నరేందర్‌రెడ్డికి కొడంగల్ కోర్టు శుక్రవారం రెండు రోజుల పోలీసు కస్టడీని మంజూరు చేసింది. లగచర్ల కేసులో విచారించేందుకు పోలీసులు కస్టడీకి తీసుకు న్నారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు పథకం పన్నారనే ఆరోపణలతో నరేందర్ రెడ్డి ఈ కేసులో కీలక నిందితుడు. ప్రస్తుతం చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఉన్న నరేందర్‌రెడ్డిని పరిగి పోలీసులు శనివారం కస్టడీలోకి తీసుకుని విచారణ నిమిత్తం వికారాబాద్‌కు తరలించారు. న్యాయవాది సమక్షంలోనే ప్రశ్నించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది.

# ప్రజా అవసరాల పరిష్కారమే మా ఎజెండా...

**ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం: నీలం మధు ముదిరాజ్..**

**బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు..**

**హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని, సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనను తెలంగాణ అస్తిత్వానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతోందని దశలవారీగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా మార్చుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో %పూజజ% మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులోని ఆర్ అండ్ బి. కార్యాలయంలో. సీఈ మధుసూదన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు..

ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మియాపూర్ నుండి పటాన్చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో.. విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇది అంశంపై అప్పటి సీఈ గణపతి రెడ్డికి సైతం విజ్ఞాపన పత్రాన్ని అందించడంతోపాటు, పటాన్చెరు పట్టణంలో స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు. రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి.. ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి. నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట పటాన్చెరు పట్టణానికి సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించాం

**అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడితే కూల్చివేత తప్పదు..!**

**బోడుప్పల్ కమిషనర్ జి. రామలింగం**

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 07 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల చెంగిచర్ల 1 వ డివిజన్ లో శనివారం ఫుడ్స్ కాలనీ యందలి అనుమతి లేకుండా నిర్మించిన 2 వ అంతస్తును పట్టణ ప్రణాళిక విభాగం వారు కూల్చి వేయడం జరిగింది. అదే విధముగా 13 వ డివిజన్ యందలి సర్వే నెంబర్ 63 లో ప్రభుత్వ భూమిలో అక్రమముగా నిర్మించిన ఇల్లును మండల రెవిన్యూ అధికారులు కూల్చివేయడం జరిగింది. కావున ఇక పై ఎవరైనా ఎటువంటి అనుమతి లేకుండా నిర్మాణలు చేపడితే తెలంగాణా మున్సిపల్ యాక్ట్ - 2019 అనుసరించి ఎటువంటి నోటీసు లేకుండా కూల్చివేస్తామని బోడుప్పల్ కమీషనర్ జి. రామలింగం హెచ్చరించారు.కావున నిర్మాణ దారులు నిర్మాణ అనుమతి తప్పనిసరిగా తీసుకొని నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ తెలిపారు.



## ఉప్పల్ మున్నూరుకాపు,రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఉదారంగా దాతలు ముందుకు రావడం సంతోషకరం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ మున్నూరుకాపు,రెడ్డి స్మశాన వాటిక సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి భవిష్యత్ కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్మశాన వాటికలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉదారంగా దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు తమకు తోచిన సహాయ అందజేసి, అభివృద్ధి పనులు చేయడం సంతోషకరమని స్మశాన వాటిక కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా ముందుకు వచ్చిన దాతలలో స్మశాన వాటిక ప్రధాన గేటును ఏర్పాటు చేసిన మేకల హనుమంత్ రెడ్డిని,స్మశాన వాటికలో గ్రానైట్ కుర్చీలు ఏర్పాటుచేసిన గిరి రామకృష్ణని, అదేవిధంగా మరోదాత స్మశానవాటికలో శివుని విగ్రహం ఏర్పాటు చేస్తున్న మేకల వెంకట్రామ రెడ్డిని కమిటీ సభ్యుల సమక్షంలో వారిని శాలువాతో సన్మానించారు.అదేవిధంగా భవిష్యత్తులో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఇదే స్ఫూర్తితో స్మశాన వాటికను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరం శాయశక్తుల కృషి చేయాలని కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. మానవుడు బతికున్న కాలములో నిత్యం సంపాదన అనే బిజీ ప్రపంచంలో సతమతమవుతారని, ఎవరు ఎంత సంపాదించినా" చివరి మజిలీ స్మశానంకు ప్రతి ఒక్కరు వెళ్లాల్సిందేనని.."ఆ స్మశాన వాటిక అనే చివరి గమ్యస్థానానికి సంతోషంగా వెళ్లేందుకు, వారిని ఆనందంగా తీసుకెళ్లేందుకు పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంను పెంపొందించేందుకు స్మశానవాటికలలో చెట్లు,తాగునీరు వసతులు,స్నానాల గదులు, ప్రజలకు పలు సౌకర్యాలు,శివుడి విగ్రహ ఏర్పాటులాంటివి..ఆయా పాలక ప్రభుత్వాలు ఏర్పాటు చేసేవని వారన్నారు. ప్రస్తుతం ఈ స్మశానవాటికలో ఉదారంగా దాతలు వచ్చి అభివృద్ధి చేయడం సంతోషకరమని కమిటీ సభ్యులు అన్నారు. ఈ స్మశాన వాటిక కోసం ప్రభుత్వం నిధులు కూడా కొద్ది మేర వచ్చాయని ఆ నిధులతో స్మశాన వాటికను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ నరసింహారెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి, మేకల వెంకట్ రెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి, మేకల రామ్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి,షామీర్పేట్ ధర్మారెడ్డి,గోనె జగదీశ్వర్ రెడ్డి,షామీర్పేట్ యాది రెడ్డి, షామీర్పేట్ నరసింహారెడ్డి, నాయబ్ వెంకటేశ్వరరావు, ఉల్చ రాజు, సుక్క చంద్ర మోహన్, కంచర్ల శ్రీనివాస్, పగడాల రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి సానుభూతి తెలిపిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్



జూబ్లీహిల్స్ డిసెంబర్ 07 (వాయిస్ టుడే ) బొరబండ డివిజన్లోని సాయి బాబా నగర్లో అత్మహత్య చేసుకున్న శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాలతో నివాళ్లు అర్పించిన అనంతరం కుటుంబానికి ప్రగడ సానుభుతి తెలిపిన మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్, కార్పొరేటర్ బొరబండ డివిజన్ & మాజి డిప్యూటి మేయర్, GHMC మరియు రెహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




## కునారిల్లిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

**మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్**

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 07 ఘట్కేసర్ : ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల సత్వర పూర్తి చేయాలని నివహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఈ సందర్భంగా ఈటెల గారి కామెంట్స్..ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం నిర్మాణ పనులు మొదలు పెట్టి 17 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేటికీ పూర్తి కాకపోవడం నా రాజకీయ చరిత్రలో ఎన్నడూ చూడని దౌర్భాగ్యం.. పాలకుల అనాలోచిత అస్తవ్యస్త నిర్ణయాల వల్ల సుమారు 2 కోట్ల రూపాయల బిల్లులు రాక నిర్మాణ జాప్యం రాష్ట్ర ప్రభుత్వానికి అసమర్ధతకు నిదర్శనం...జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు పిల్లల కోసం ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా చితికిపోయి బిల్లులను తనకా పెట్టి డబ్బులు వడ్డీ లెక్క తెచ్చుకోవాల్సిన దుస్థితి..ఘట్కేసర్ బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు జమ్మికుంటలో మొదలైన రైల్వే బ్రిడ్జి పనులు ఎప్పుడో పూర్తయినాయి..ఈయొక్క బ్రిడ్జి నిర్మాణంలో నా వంతు బాధ్యతను నిర్వహించి సంబంధిత శాఖలతో చర్చించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చేయడం నా బాధ్యత అని అన్నారు.



## శ్రీ కార్యసిద్ది గణపతి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవం

**ప్రత్యేక పూజలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్**

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 07 మేడిపల్లి : శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయం,పీర్జాదిగూడ, వరంగల్ హైవే సీపీఆర్ఐ ఎదురుగా జరిగిన శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ అమర్ సింగ్, ఈ వేడుకలు భక్తుల మధ్య అత్యంత ఉత్సాహంగా జరిగాయి.మేయర్ అమర్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహోత్సవం వేడుకలలో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,పాశం బుచ్చి యాదవ్,తవిటి ప్రశాంత్ మరియూ తదితరులు పాల్గొన్నారు.



## భానూర్ గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం

**దర్శించుకున్న మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెర: పటాన్ చెరు మండలం భానూర్ గ్రామంలో బొమ్మ రవీందర్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంఛార్జి నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## చిలికేశ్వర ఆంజనేయస్వామి ఆలయ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్:- చిల్కానగర్ డివిజన్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిలికేశ్వర ఆంజనేయస్వామి దేవాలయాన్ని శనివారంరోజు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు ఎంతో వేగంగా జరుగుతున్నాయని అభినందిస్తూ నిర్మాణంలో భాగంగా ఎటువంటి సహాయ సహకారాలకైన తాను ముందుంటానని వారికి అభయం ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇచ్చిన ప్రోత్సాహానికి ఆనందం వ్యక్తపరుస్తూ ఆలయాన్ని వీలైనంత త్వరలో పూర్తిచేసి చిల్కానగర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో తెస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ప్రజాపాలన విజయోత్సవ సభ ప్రెస్‌మీట్

**బిఆర్ఎస్ పాలనలో బోడుప్పల్ అభివృద్ధి శూన్యం..!**

**అవిశ్వాసం తర్వాత 30 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టం..!**

**నిరంతరం బోడుప్పల్ అభివృద్ధి కోసం శ్రమిస్తా..!**

**నాకు సహకరించినా వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు..!**

**బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్..!**



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 07 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పరిపాలన విజయోత్సవంలో భాగంగా శనివారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించడం, వారి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం మన ప్రభుత్వ దార్శనికతకు మచ్చుతునక, ప్రజా పాలనలో భాగస్వామ్యంగా ప్రతి ఒక్క పౌరుడి గొంతును వినిపించే విధానాన్ని అమలు చేసేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విజయోత్సవం ప్రజల ఆశీర్వాదాలతో సాధ్యమైంది. ఈ కార్యక్రమం ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలు చూపించడంలో కీలక పాత్ర పోషించనుంది అని పేర్కొన్నారు. ఈ విజయోత్సవం సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పరిపాలన కార్యక్రమం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని, ఈ కార్యక్రమం కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సమానంగా అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఆధ్వర్యంలో మౌలిక వసతులు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బి- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, భుక్య సుమన్, చీరాల నరసింహ, రాసాల వెంకటేష్ యాదవ్, సీసా వెంకటేష్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు రంగ భ్రమ్మన్న గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, కొత్త ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు జక్కల రాములు హరినాథ్ రెడ్డి, రాపోలు ఉపేందర్, 13వ డివిజన్ ఇంచార్జి జెన్న రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 8 డిసెంబరు 2024



## సీఎం సహాయనిధి చెక్కులు అందించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్ డిసెంబర్ 7 వాయిస్ టుడే: రహేమత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ లోని సీఎం సహాయనిధి చెక్కులు 10మంది లబ్ధిదారులకు అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు.ఫయాజ్. లియకత్.అరుణ్. రాకేష్. సమద్. హైమద్. సురేందర్. ఎన్ రెడ్డి ధనుజ ప్రవంతి రఘు విజయ. ఉనస్.జావిద్.అస్లాం.ఇతర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీడిసెంబర్ 7(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోనగా పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ద్వారా మంజూరైన రూ.2,10 లక్షల పది వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబాలకు అందచేజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని గాంధీ తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యాలకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని గాంధీ తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి త్వరలోనేమరింత ఆర్థిక సహాయం మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కు సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ట్రాఫిక్ అంతరాయమంటూ ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

### పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ,

శేరిలింగంపల్లి, డిసెంబర్ 7(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లను ఏర్పాటు చేసిన ఆక్రమణలను శనివారం శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు మసీద్ బండ నుంచి మై హోమ్ మంగళ రోడ్డులో సుమారు రెండు కిలోమీటర్ల మేర ఫుట్ పాత్ ల మీద ఉన్న చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ రవీందర్, జి షాన్ లు తెలిపారు.

## విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలి: ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి

సికింద్రాబాద్/మేడిపల్లి, డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు బోధించాలని, ప్రైవేటు కార్పోరేటు పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా కాకుండా ఉన్నత విలువలతో కూడిన విద్యావ్యాప్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలని మేడపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి సూచించారు. బోడుప్పల్ శు భోధయ కాలనిలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో శనివారం స్పోర్ట్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు వివిధ రకాల ఆటలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. ముఖ్య అతిథి విచ్చేసిన ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ... పిల్లలకు చదువుతో పాటు ఆటలు శారీరక, మానసిక దృఢత్వన్ని క్రమశిక్షణను ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డైరెక్టర్ కౌశిక్ రెడ్డి,ప్రిన్సిపాల్ సరిత విలియమ్స్, నీలిమాదేవి, రీజనల్ ఆఫీస్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మంచి నాయకులుగా ఎదగండి

**ఏడాదిలోనే యువతకు 50 వేలకుపైగా ఉద్యోగాలు..**

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లండి..**

**యువజన కాంగ్రెస్ నాయకులకు సంపూర్ణ సహకారం..**

**నీలం మధు ముదిరాజ్..**

**యువజన కాంగ్రెస్‌కు నూతనంగా ఎన్నికైన నాయకులకు సన్మానం..**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యువజన కాంగ్రెస్ నేతలు మంచి నాయకులుగా ఎదగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఇటీవల ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలల్లో గెలుపొందిన వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శనివారం నీలం మధు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్ తో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో యువతకు పెద్ద పీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగ యువతకు అండగా నిలబడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి నేతకు పార్టీ గుర్తించి గౌరవిస్తుందన్నారు. గతంలో యువజన కాంగ్రెస్ నాయకులుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన యువ నేతలంతా ప్రభుత్వంలో ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీగా, అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో మరియు వివిధ నియోజకవర్గాలలో వివిధ హోదాలలో యువజన కాంగ్రెస్ కు ఎన్నికైన నాయకులంతా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

నన్ను కలిసిన వారిలో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి హనుమంత అనిల్, పటాన్ చెరు అసెంబ్లీ ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, పటాన్చెరు మండల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉమర్, వైస్ ప్రెసిడెంట్ చిన్న సాయి, ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మన్నే నరేందర్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ బాబా, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నివేళలా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## దివ్యాంగులకు పరికరాలను, పెంచిన పెన్షన్లు మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లిబీ డిసెంబర్ 7(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు పరికరాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఐడీఎల్ చెరువు వద్ద ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూశక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వికలాంగులకు బ్యాటరీ త్రీ వీల్ సైకిళ్లు, సంక కర్రలు చేతి కర్రలను వీల్ కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందంజేశారు.ఈ మేరకు వికలాంగుల అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు అందించాల్సిన పరికరాలను, ప్రభుత్వం వికలాంగుల పెంచిన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అండగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉంటాడని గతంలో తన సొంత నిధులతో వందల మందికి ఉచితంగా మోటారు సైకిలను అందించామని రాబోయే రోజుల్లో మరి కొంతమందికి ఉచితంగా మోటార్ సైకిళ్లు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అదేవిధంగా ప్రభుత్వం నుండి వికలాంగులకు రావాల్సిన పరికరాలను వచ్చే విధంగా అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కొన్ని నాగేశ్వరావు రాష్ట్ర నాయకులు బుద్ధికొండ కిరణ్, అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎరుకల కులస్తుల సమస్యలను శాసనమండలి సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం



సికింద్రాబాద్, డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎరుకుల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసన మండలి సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు నేతృత్వంలో పలువురు ఎరుకల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కలిసి కోరారు.ఈ మేరకు శనివారం కవితను ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల కుటుంబాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను యధావిధిగా కొనసాగించాలని, చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేషన్ కు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, గిరిజన సమస్యలను పరిష్కారం కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఎరుకల నాంచారమ్మ జాతరకు రూ.10 లక్షల బడ్జెట్ కేటాయించేలా ప్రభుత్వాన్ని కోరాలని కోరారు. హైదరాబాద్ నిజాంపేట్ లో ఎరుకల ఆత్మగౌరవ భవనం ను పూర్తి చేయాలని,ఓరుగల్లు ములుగు జిల్లా రామంజపురం గ్రామంలో కాకతీయ రాజులు 800 సంవత్సరాల క్రితం నిర్మిం చిన ఎరుకల నాంచారమ్మ పంచ కూటాలయాన్ని పుణ:నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈనెల 9న జరుగ నున్న శాసన మండలి సమావేశాల్లో ఈ అంశా లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని లోకిని రాజు కోరారు. కవిత కు కలిసి వినతి పత్రం సమర్పించిన వా రిలో ఎరుకల సంఘం ప్రతినిధులు కూతడి రవికుమార్, కోనేటి నరసింహ,వనం రమేష్, కూతాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజాభీష్టం మేరకు విజయోత్సవ సంబరాలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్ పల్లిబీ డిసెంబర్ 7(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవాలు కూకట్ పల్లి నియోజకవర్గంలో అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు శనివారం నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ బాలాజీ నగర్ లో పెద్ద ఎత్తున కార్యకర్తలు విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కేక్ కట్ చేసి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాల్వ సుజాత, నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్బోధించారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలను వారు తూర్పార పట్టారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప రాష్ట్రంగా కేసీఆర్ తయారు చేశారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని హామీ ఇచ్చారు.



కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజామోదం మేరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి గారు జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ టీఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన హామీలపై అమలు చేయని హామీలపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చ కు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి టీఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ .8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు రూ 53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు. నాయకులు సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, వేణు, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవరావు, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, మైఖేల్, గోపిశెట్టి రఘు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు మరియు సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో మరో గురవాయణం పుస్తకావిష్కరణ

**ఇది నా ఆత్మ కథ కాదు**
**నా అనుభవాల సంకలనం**

**డాక్టర్ గురవారెడ్డి**



సికింద్రాబాద్, డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): హ్యాపీనెస్...సంతోషాన్ని మించిన వరం ఇంకొకటి లేదు అలాంటి సంతోషన్ని ఎంతమంది వారు రోజువారి జీవితంలో పొందగలుగుతున్నారని చూస్తే హ్యాపీనెస్ ఇండెక్స్ లో ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశం 126వ స్థానంలో ఉంది. మానవ సంబంధాలు దెబ్బ తినడమే ఇందుకు కారణం ఇలాంటి పరిస్థితుల్లో మానవీయ సంబంధాలు, కుటుంబం, సమాజం, గురించి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా మరోసారి మన ముందుకు తీసుకువచ్చిన " మరో గురవాయణం" పుస్తకం ప్రతి ఒక్కరు తప్పక చదవాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

శనివారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వి గురవారెడ్డి రచించిన మరో గురవాయణం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శాంతా వసంత ట్రస్ట్ వర ప్రసాద్ రెడ్డి, కిమ్స్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ బి. భాస్కరరావు, యండమూరి వీరేంద్రనాథ్, గురువారెడ్డి సతీమణి డాక్టర్ భవానీలతో కలిసి మరో గురవాయణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ మరో గురవాయణం మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తుందనీ, మానవీయ సంబంధాలు సమాజం గురించి ఆలోచింపజేసే విధంగా మరో గురవాయణం పుస్తకం అని, ఇది నా ఆత్మకథ కాదు నా అనుభవాల సంకలనం అని, 2011లో మొదటి ప్రచురణతో గురవాయణం మొదటి సంచిక ఆరుసార్లు ముద్రించి 18 వేల కాపీలను అందరికీ ఉచితంగా అందజేశామని, ఇప్పుడు మరో గురవాయణంలో నా జీవితంలో అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తులు, నా చిన్ననాటి జ్ఞాపకాలు, నేను చదివిన, మెలిగిన, నా ప్రయాణంలో నా వెన్నంటు ఉండి నడిపించిన వారు, నాకు నిత్యం సాయం చేసే సవచర్లను గుర్తు చేసుకుంటూ నాకు నచ్చిన రచయితల రచనలు ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. మరో సంవత్సరంలో మూడవ గురవాయణం తీసుకువస్తానని గురవారెడ్డి తెలిపారు. ఈ పుస్తకాన్ని చదివితే మన జీవితంలో గడిచిన బాల్యాన్ని ఒకసారి గుర్తు చేసుకోవచ్చుని, కాఫీ టేబుల్ బుక్ లాగా ఎలాంటి శైలి లేకుండా సాఫీగా సాగిపోయేలా రాసిన పుస్తకాన్ని అందరూ చదవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు తెలిపారు. నాటి జ్ఞాపకం కళ్ళల్లో మెదులుతుంటే – నేను నింగికెగిసిన గాలిపటం నేలకు దిగినట్టే అంటూ గజల్ శ్రీనివాస్, కనని బిడ్డ కడుపులో బాధపడే విషయాలను మరో మరో గురువాయణంలో అద్భుతంగా రాశారని సుద్దాల అశోక్ తేజ, డాక్టర్ గురువారెడ్డిని చూసి ప్రతి డాక్టర్ నేర్చుకోవాలని పదేపదే నేను డాక్టర్లకు సూచిస్తుంటానని కిమ్స్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ భాస్కర్ రావులు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగరాజు గున్నం, నటుడు బాల ఆదిత్య, హాస్యనటుడు గుండు సుదర్శన్, జెడీ లక్ష్మీనారాయణ, మృణాళిని, డైరెక్టర్ మోహన్ కృష్ణ ఇంద్ర గంటిలతో పాటు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ వైద్యులు, గురవారెడ్డి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.



## పెంబర్తి వద్ద కాల్వను సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాల్వలను,చెరువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు.ఆలేరు మండలం శారజిపేట,టంగుటూరు,మందనపల్లి,తూర్పుగుడెం, గ్రామాలకు చెరువులు నింపేందుకు జలయజ్ఞం లో భాగంగా కాల్వను సందర్శించి నీటిని నింపేందుకు కృషి చేస్తున్నారు.ఈ మేరకు సంబంధించిన అధికారులతో క్షేత్రస్థాయిలో మ్యాప్ ని పరిశీలించారు.మరో 10రోజుల లోపు ఈ మూడు తో పాటు పలు గ్రామాల చెరువులు నీండి అలుగు పారుతాయన్నారు.ఈ సందర్శనలో ఆలేరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.



## హనుమంతుడి సేవలో రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట, వాయిస్ టుడే: నారాయణపేట జిల్లా బైరంకొండ గ్రామంలో ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మహోత్సవాలను పురస్కరించుకొని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవాలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో నిర్వాహకులు స్వాగతం పలికారు. దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి పండుగలను వైభవంగా నిర్వహించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి



వాయిస్ టుడే తొర్రూరు డిసెంబర్ 7: మండలంలోని నాంచారి మదూరు గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కేశగాని వీరయ్య కల్లు గీత వృత్తి లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రమాదవశత్తు తాటి చెట్టు పైనుండి జారీ పడడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు.మృతుడికి భార్య కనకతార తోపాటు కుమారులు సోమేశ్,మహేష్ లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దికొండ మధు గౌడ్ కోరారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**– పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



వాయిస్ టుడే తొర్రూరు డిసెంబర్ 7: తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 10వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మంజూరైన రూ.15 లక్షలతో గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారాని,రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తొర్రూర్ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తొర్రూర్ లో చేపడుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేకుంటే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాబోయే రోజుల్లో తొర్రూరు రూపురేఖలు మారుస్తానని అన్నారు.ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,గంజి విజయపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాపు రెడ్డి,వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, నర్కుటి గజానంద్, కొలుపుల శంకర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కిషన్ యాదవ్, గుండాల నర్సయ్య,తూనం శ్రావణ్, ముద్దసాని సురేష్,వరప్రసాద్, బండారు వెంకన్న, వెన్నం సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో కివి పబ్లిక్ హై స్కూల్ ప్రభంజనం

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 07: హన్మకొండ జిల్లా జక్రియా ఫంక్షన్ హాల్ లో బి.ఎం.ఆర్. కరాటే దూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు ఇటీవల జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ –2024 పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు గాను 4 రాష్ట్రల నుండి సుమారు 550 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యినారు, ఈ పోటీలలో వరంగల్ నగరం లోని కరీమాబాద్ కివి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కుమిటి & కటాస్ విభాగం లో కాంస్య మరియు వెండి పథకాలు సాధించినారని స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి ఈ సందర్భంగా తెలిపారు, పథకాలు సాధించిన వారిలో సాత్విక్, ఎస్ వరుణ్, ఎం. యోజిత్, జె. లలిత్, వి. సాయి చరణ్, బంగారు పథకాలు, వెండి పథకాలు సాధించిన వారి లో విష్ణు, నంద కిషోర్, సోనం, కన్నయ్య, సృజన్ లు ఉన్నారని అయన తెలిపారు. వీరందరిని స్కూల్ వైస్ ప్రిన్సిపాల్, మరియు కోచ్ లు, బండారి సంతోష్, యూ.రణదీప్ లు ప్రత్యేకంగా అభినందించారని ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు.





## ఎమ్మెల్సీ కవితను కలిసిన జోగి కులస్తులు

సికింద్రాబాద్ డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా జోగి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో మాట్లాడాలని జోగి కులస్తులు ఎమ్మెల్సీ కవితను బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో కలిశారు. తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి నేతృతంలో సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం నరహరి మాట్లాడుతూ జోగి కులస్తులు అత్యంత వెనుకబడి ఉన్నారని ఉద్యోగాల్లో కూడా చాలా తక్కువగా ఉన్నారని చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. మా వృత్తి వన మూలికలను సేకరించి ఆయుర్వేద వైద్యం చేసే వారు అని, వన మూలికలను గుర్తు పట్టడంలో దిట్టగా ఉన్న జోగి కులస్తులు అడవులు అంతరించిపోవడంతో వృత్తి దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వనమూలికలు పెంచుకోవడానికి ప్రభుత్వం 5 ఎకరాల భూమిని ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు సబ్సిడీ పైన ఆటోలు కార్లు జెసిబిలు ఇవ్వాలని కోరారు. అనేక సమస్యలను వినతిపత్రం ద్వారా ఎమ్మెల్సీ కవితకు ఇవ్వడం జరిగిందన్నారు. మీ సమస్యల మీద శాసనమండలిలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలిసిన వారిలో మల్కపల్లి శ్రీహరి, జోగి శ్రీనివాస్, జోగి శ్రీకాంత్, జోగి శ్రీనివాస్, జోగి లక్ష్మీనారాయణ, జోగి శ్రీనివాస్, జోగి నరసింహులు, జోగి బలరాం, జోగి నారాయణ, జోగి రాకేష్, జోగి విశ్వనాథ్, జోగి లాలునాథ్ తదితరులు ఉన్నారు.



## మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో తండ్రి లేని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కాచిగూడ: తండ్రి లేని పిల్లలకి, మరియు డిగ్రీ, ప్రొఫెషనల్ స్కోర్స్ లో ప్రతిభ కనబరిచిన పిల్లలకి శనివారం రోజు కాచిగూడలోని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ట్రస్ట్ భవన్ మ్యాదం అంజయ్య హాల్లో మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకటి నుండి 126 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆ పురస్కారాలు (స్కాలర్షిప్) అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్,రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు హాజరయ్యారు. తండ్రి లేని పిల్లలకి, మరియు డిగ్రీ, ప్రొఫెషనల్ స్కోర్స్ లో ప్రతిభ కనబరిచిన పిల్లలకి శనివారం రోజు కాచిగూడ లోని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ట్రస్ట్ భవన్ మ్యాదం అంజయ్య హాల్లో మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిమ్మరసంలోని పల్లి జిల్లాల్లో ప్రతిభ కనబరిచి ఒకటి నుండి 126 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆ పురస్కారాలు (స్కాలర్షిప్) అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్,రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు హాజరై మాట్లాడుతూ కులాలు పార్టీలకు అతీతంగా పని చేయాలనీ, పేదింటి పిల్లలనీ పెళ్లిళ్లు చేసుకుని మున్నూరు కాపు వారు ఆదర్శంగా నిలవాలనీ హనుమంతరావు అన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3000 బెడ్ షీట్స్ ఉచితంగా పంపిణీ

**– యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– కలెక్టరేట్ సమావేశం మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు 3000 బెడ్ షీట్ లను శనివారం రోజు పంపిణీ చేశారు. గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావముతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3000 బెడ్ షీట్స్ ఉచితంగా అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు బెడ్ షీట్స్ పంపిణీ చేయడము జరిగింది. ట్రైబల్ హాస్టల్ లకు 528 , బిసి వెల్ఫేర్ హాస్టల్ లకు 1007, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ లకు 100, కే జి బి వి %డ%మోడల్ స్కూల్ లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన..ప్రజా విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు .దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రోఫెసర్ అలేఖ్య పుంజల,బృందం అన్ని జిల్లాలో పర్యటించడం జరిగిందని . ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు సాయంత్రం 6 గంటలకు ప్రోఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 8 డిసెంబరు 2024



## ఉపాధి అవకాశలు కల్పించాలనే పట్టుదలతో సీఎం: ఎంపీ కావ్య

**టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ**

**రాష్ట్ర రెండవ రాజధానిగా సీఎం వరంగల్ అభివృద్ధి**

**పాల్గొన్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశలు కల్పించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ఎంపీ కావ్య కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును సందర్శించి అనంతరం భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా 863మంది భూ నిర్వాసితుల లబ్ధిదారులకు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి 5వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది పూర్తి అయిందని, ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన ముందే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులను తీసుకువచ్చేందుకు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తున్నారని, గత ప్రభుత్వ పాలకులు ఎనాడైనా రాష్ట్ర సమస్యల పై ఢిల్లీకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతొందని వెల్లడించారు. పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల నుండి 60లక్షల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజా పాలనకు ప్రజల అండ దండలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే కే.ఆర్

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ఐటీ, కమ్యూనికేషన్ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మరియు హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్ లు ఘనస్వాగతం పలికారు. కాజీపేట మండలంలోని మడికొండలో గల బస్వరాజు సారయ్య పెట్రోల్ బంక్ వద్ద హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రవణ్, నాయకులు బిల్లా రవీందర్, కుర్ల మోహన్, వస్కుల శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### ఐదు రోజుల్లోనే కేసును చేదించిన మట్టేవాడ పోలీసులు



వరంగల్ ( వాయిస్ టుడే ), డిసెంబర్ 7 నగరంలో సంచలనం సృష్టించిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ వెలిగేటి రాజమోహన్(62) హత్య కేసును మట్టేవాడ పోలీసులు చేదించారు. నేర స్థలం వద్ద ఎలాంటి ఆధారాలు దొరకకుండా కేసు క్లిష్టతరంగా మారినప్పటికీ కేసు ను ఛాలెంజ్ గా తీసుకున్న వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి కేసును కేవలం ఐదు రోజుల్లోనే చేదించారు. శనివారం నాడు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను అయన వెల్లడించారు.

నిందితుడు జక్కుల శ్రీనివాసరావు(45) స్వస్థలం ములుగు జిల్లా, మంగపేట మండలం, కోమటిపల్లి గ్రామం కాగా ప్రస్తుతం హనుమకొండ రెవెన్యూ కాలనీ, ప్రగతి నగర్ లో కిరాయికి ఉంటున్నాడు. ఇతడు కోమటిపల్లికి చెందిన మణెమ్మ అనే మహిళతో సహజీవనం చేస్తూ హనుమకొండలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం శ్రీనివాసరావుకు ఒక మొబైల్ ఫోన్ దొరకడంతో అట్టి ఫోనును తిరిగి ఇచ్చే క్రమంలో మృతుడు వెలిగేటి రాజమోహన్ పరిచయం అయ్యాడు. అనంతరం మృతుడు రాజమోహన్ శ్రీనివాసరావుతో చాలా సన్నితంగా ఉంటూ తరచూ కలుస్తూ మద్యం సేవిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో మృతుడు రాజ మోహన్ తన వ్యక్తిగత వివరాలన్నీ శ్రీనివాస్ కు తెలిపి తను ప్రస్తుతం ఒంటరిగా నివసిస్తున్నారని ఎవరైనా ఒంటరి మహిళ ఉంటే పెళ్లి చేసుకుంటానని నిందితునికి తెలిపడం జరిగింది,దాన్ని ఆసరాగా తీసుకొని నిందితుడు తన వ్యాపారానికి ఐదు లక్షల అవసరం ఉందని అడిగాడు. ఈ క్రమంలో వీరిద్దరూ గత రెండు నెలలుగా క్రమం తప్పకుండా కలుస్తూ నగరంలోని వివిధ మద్యం దుకాణాలలో మద్యం సేవిస్తూ ఉండేవారు. పలుమార్లు రాజమోహన్ ను డబ్బులు కావాలని అడిగిన అతను ఇవ్వకపోవడంతో ఎలాగైనా తన ఒంటిమీద ఉన్న బంగారంనైన తీసుకోవాలని, అవసరమైతే అతన్ని చంపి బంగారం పొందాలని శ్రీనివాస్ పథకం వేశాడు. ఈ నెల 2 తారీకు న మద్యం తాగుదాం అని చెప్పి మృతుడిని నమ్మించి రెవెన్యూ కాలనీలోని తన ఇంటికి రాత్రి 9:30 గంటల ప్రాంతంలో తీసుకొని వెళ్లి అక్కడ రాజమోహన్ కు అతిగా మద్యం తాగించి ఆ తర్వాత రోకలిబండతో తలపై విచక్షణారహితంగా పలుమార్లు కొట్టడం జరిగింది. తర్వాత అతని ఒంటిపై ఉన్న బంగారు బ్రాస్లెట్, గొలుసు, మూడు ఉంగరాలు తీసుకొని మృతుడు అరవకుండా తువ్వాలతో గొంతు నులిమి కాళ్లు కొట్టుకొనుచుండగా కుక్క గొలుసుతో కాలు కట్టివేసి దానికి తాళం వేసి మృతుడిని గోనసంచిలోకి నెట్టాడు. ఆ తర్వాత రాజమోహన్ వచ్చిన కారులోనే వెనక సీటులో మృతదేహం ఎక్కించి నగర శివారులో ఎక్కడైనా పడేద్దాం అనే ఉద్దేశంతో నిందితుడు తన ఇంటి వద్ద నుండి కారు నడుపుకుంటూ వడ్డేపల్లి రోడ్డు ద్వారా కేయూసి జంక్షన్ పెగడపల్లి డబ్బాలు నుండి రెడ్డిపురం చెరువులోకి వెళ్ళు దారిలో అక్కడ పడేదామని అనుకోగా అటువైపు జనసంచారం ఉండడంతో మరల కారుని నడుపుకుంటూ కెనాల్ లో పడవేద్దాం అని వెళ్లి ప్రక్కన మట్టి రోడ్డు నుండి ములుగు రోడ్డుపైకి వచ్చాడు. ములుగు రోడ్డు నుండి ఎంజీఎం జంక్షన్ ద్వారా మున్సిపాలిటీ ఆఫీసు పక్కన గల పెట్రోల్ పంపు నుండి భద్రకాళి గుడి దాటి రంగంపేట ప్రాంతానికి వచ్చి అక్కడ ఎలాంటి జనసంచారం లేకపోవడంతో రోడ్డు పక్కన కారు నిలిపి మృతుడికి సంబంధించిన చెప్పులను అక్కడే ఒక ఇంటి దగ్గర వదిలిపెట్టి అక్కడి నుండి నడుచుకుంటూ వచ్చి ఒక ఆటోలో వెళ్లిపోవడం జరిగింది. తర్వాత తన ఇంటిదగ్గర ఎలాంటి ఆధారాలు దొరకకుండా అన్నింటినీ కడిగి ఆ గుడ్డలను తుప్పల్లో దాచివేసి మృతుడికి సంబంధించిన మొబైల్ ఫోన్ కూడా ఇంట్లో దాచాడు. అయితే తెల్లవారుజామున రంగంపేట వద్ద కారులో మృతదేహాన్ని చూసిన వారు పోలీసులకు సమాచారం అందించడంతో మట్టేవాడ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. అక్కడ ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసులకి కేసు సవాల్ గా మారింది. ఈ క్రమంలో వరంగల్ ఏసీబీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్లోని క్రైమ్ పార్టీ మరియు ఆఫీసర్లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి సుమారు 1000 సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుడు ప్రయాణించిన ఆటోని తెలుసుకొని వరంగల్ నగరంలో ఉన్న ఆటో డ్రైవర్ అందరితో మాట్లాడి వారి ద్వారా నిందితునికి సంబంధించిన ఇంటిని తెలుసుకున్నారు. అనంతరం నిందితుడు శ్రీనివాసరావు ను పట్టుకుని అతని వద్ద నుండి మృతుడికి సంబంధించిన సెల్ ఫోన్, సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, నేరం చేయడానికి ఉపయోగించిన రోకలి బండను, మృతుని రక్తంతో తడిచి ఉన్న షర్టు మరియు రక్తపు మరకలు ఉన్న నేరస్తుని షర్టును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో యూట్యూబ్ జర్నలిస్టుగా పనిచేస్తూ బెదిరింపులకు పాల్పడే వాడని పోలీసులు తెలిపారు. నిందితుడు ఈ హత్య తో పాటు బ్లాక్ మెయిల్ చేయడం, పెళ్లి సంబంధాలు కూడా చూస్తానంటూ అందమైన అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ వారిని మభ్యపెట్టి నమ్మించడం తద్వారా నమ్మిన వారిని చంపి వారి దగ్గర ఉన్న బంగారం డబ్బు తీసుకోవడం అనే ఆలోచనతో జరిగినట్లు తెలిపారు. నేరస్తున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్వాడ పోలీస్ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి మరియు ఎస్ఐలు విట్టల్, నవీన్, సాంబయ్య, లచ్చయ్య మరియు సబ్ డివిజన్ కు సంబంధించిన క్రైమ్ పార్టీ సిబ్బందిని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, డిసిపి షేక్ సలీమా మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు అభినందించారు.

ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ యుగంలో ఎవరు తప్పు చేసినా పోలీసుల నుండి తప్పించుకోలేరని నేరం చేసేవారికి మరియు నేరస్తులకు ఏసిపి నందిరాం నాయక్ హెచ్చరికలు జారీ చేశారు.

## ఎం జె పి టి బి పాఠశాలలలో ఆకస్మిక తనిఖీలు

**విద్యార్థుల్లో మనోధైర్యాన్ని మరియు భరోసా నింపడానికి సందర్శన**

**నేరుగా పిల్లలతో మధ్యాహ్నం భోజనాలు**

**కలిసి రండి – విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం**
**బిఆర్ఎస్ నాయకులకు పిలుపు – ఒడితల ప్రణవ్**

హుజురాబాద్ డిసెంబర్ 7 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మరియు సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజేపిబిటి బాలుర పాఠశాలలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు చేపడుతున్నామని అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భోజన విషయంలో అనేక రకాల చర్యలు తీసుకుంటున్నదని అలాగే మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తామని ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధిగా ఉంటుందని తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవాస్తవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని టిఆర్ఎస్ నాయకులను కోరారు విద్యార్థుల భవిష్యత్తును రాజకీయం చేయవద్దని ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్లు తెలియజేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్ల ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పాఠశాలలను సందర్శించినందుకు పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# మీ శ్రమ ఫలితమే నేడు మన ప్రజా ప్రభుత్వ ఏర్పాటు

**పదేళ్లలో ఏమీ చేయకున్నా గొప్పలు చెప్పుకుంటున్న నేతలు**

**కక్షపూరితంగా పెట్టిన కేసులను తొలగించాలి**

**బి.ఆర్.ఎస్ నేతలు పోలీస్ అధికారులపై దుశ్చర్యలు**

**కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించనట్టు**

**– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: "మీ శ్రమ ఫలితమే నేడు మన ప్రజా ప్రభుత్వ ఏర్పాటు" అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సాయంత్రం హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో వరంగల్ పశ్చిమనియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ ప్రజా విజయోత్సవ సభను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఈ విజయోత్సవ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం అని అన్నారు.

పదేళ్లలో ఏమీ చేయకున్నా గొప్పలు చెప్పుకుంటున్న నేతలకు గడిచిన సంవత్సర కాలంలో అన్ని రంగాల్లో నగరాన్ని అభివృద్ధి చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉందని సగర్వంగా తెలియజేసేందుకే ఈ విజయోత్సవ సభ అన్నారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అవమానాలు, కేసులు, దెబ్బలు తిన్నారని.. అధికారంలోకి రాగానే కష్టపడ్డ నేతలకు పదవులు ఇవ్వాలని చూసిన క్రమంలో వారిపైన ఉన్న కేసుల కారణంగా ఎలాంటి అర్హత లేదని చెప్పడం చాలా బాదేసింది ఎమ్మెల్యే ఆవేదన చెందారు. స్వలాభాలకోసం పెట్టిన కేసులు కాదవి.. పార్టీ కార్యక్రమాలలో నాటి అధికార పార్టీ వైఖరిని ఎత్తిచూపినందుకు వచ్చినవని ఎమ్మెల్యే నాయిని ఆగ్రహం వ్యక్తంచేశారు. పదవులు రాకపోవడం వలన చాలా బాధేస్తుంది, పార్టీ కోసం జెండా పట్టుకుని నడిచిన వాళ్ళకి పదవులకు రాకపోవడం వలన చాలా నష్టపోతున్నారని అన్నారు. గత పదేళ్లలో కక్షపూరితంగా పెట్టిన కేసులను తొలగించాలని ప్రజా విజయోత్సవ సభ వేదిక ద్వారా ఎమ్మెల్యే నాయిని ముఖ్యమంత్రి ని కోరారు. సభ పై సన్మానం చేసుకున్న వాళ్లే కాదు ఇంకా చాలామంది నాయకులు పార్టీ కోసం కష్టపడ్డారు వాళ్లందరికీ నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తునట్టు తెలిపారు.



నా జీవితకాలంలో రాజకీయంగా ఎవరికైనా రుణపడి ఉన్నానంటే అది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాజేందర్ రెడ్డికి అన్యాయం జరుగుతుందని ఈ ఎన్నికల్లో తప్పకుండా టికెట్ ఇచ్చి గెలిపించాలని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కోరుకున్నారని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. నా ఒక్కడి కృషి కాదు జిల్లా ఎమ్మెల్యేలు సమిష్టి కృషి ఫలితమే నేడు జిల్లాలకు వరాలు వచ్చాయన్నారు. ప్రతి సారీ ముఖ్యమంత్రిని అందరం ఐకమత్యంగా వెళ్లి కలసి జిల్లాకు నిధులను తెచ్చుకోగలిగామని అన్నారు. మీ భాధ్యతగా నన్ను గెలిపించారు.. నావంతుగా గడిచిన ఏడాది కాలం నిధులు, అభివృద్ధి అంటూ నగర రూపురేఖలు మార్చుకున్నామన్నారు. రేపటి నుంచి పార్టీకోసం కష్టకాలంలో నిలబడ్డ ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటున్న.. రానున్న ఆరు నెలల్లో దశల వారీగా పదవులను భర్తీ చేసే పనిలో ఉంటానని ఎమ్మెల్యే నాయిని హామీనిచ్చారు. నన్ను వ్యక్తిగతంగా దూషిస్తే సర్దుకుని పోతాకానీ పార్టీకి కళంకంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీ నేతలు పిచ్చి లేసినట్టు ప్రతిసారి విమర్శలలో నిమగ్నం అవుతున్నారు అని అన్నారు. మంత్రి సురేఖ అక్క మీద మాట్లాడిన ఎదవలను చెప్పులతో కొట్టాలి, ఒక ఆడ మంత్రిని పట్టుకుని ఇలాంటి మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు.

మీరు పదేళ్లుగా అధికారంలో ఉన్నారు కదా ఖాజీపేట డివిజన్ చేయండి, కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయండి.. ఇవన్నీ చేతకాక, చావలేక ఏడాదిలోపే అన్ని అయిపోయి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు అని, విమర్శించడం సిగ్గుగా లేదా అని ప్రతిపక్షాలను ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని మాటలు చెప్పుకుంటూ తిరుగుతూ కాలయాపన చేస్తున్నారని ఎద్దేవాచేశారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి కేంద్రాన్ని ఒప్పించి నిధులను తెచ్చుకుంటుంటే మీ కళ్ళు ఒరువడం లేదనని అన్నారు. జైలుకు పోవాలని కుతూహలంతో బి.ఆర్.ఎస్ నేతలు పోలీస్ అధికారులపై దుశ్చర్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. మీరు పదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు కనీస సూచనప్రాయమైన ప్రతిపక్ష పాత్ర కూడా పోషించలేక పోతున్నారని, చేసిన తప్పులకు పోలీస్ శాఖ కేసులు పెడితే లిక్కరు కేసులో పోయి వచ్చిన కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించనట్టు ఉందన్నారు. ఏడాదికాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునట్టు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతిఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికలో, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులను, కార్పొరేటర్లను, నాయకులను ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రజా ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ నియోజకవర్గ పర్యవేక్షకులు ఆరపెల్లి మోహన్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర హజ్ యాత్ర చైర్మన్ కుసుర్ పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుచన రవళి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, సోషల్ మీడియా కార్యకర్తలు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌ను సందర్శించిన రాష్ట్ర ఐ టీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 07: వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమము లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం నాడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు కార్యక్రమం లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ ప్లాట్లు కలిగిన లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు, 10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్సీమీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు,పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగేమ్ మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు అయన శంకుస్థాపన చేశారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసిత లబ్ధిదారులకు పట్టాలు అందించి, పారదర్శకంగా డ్రా పద్దతిలో లే అవుట్ ప్లాట్ల కేటాయింపు నిర్వహణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కొరకు తమ అమూల్యమైన భూమిను చేసిన 863 మంది భూ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్లు అందించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్ళను కూడా మంజూరు చేశారన్నారు. నిబంధనల మేరకు 50 గజాలు కేటాయించబడిన నిర్వాసితులకు కనీసం 74 చదరపు గజాలు లేదా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రకారం అవసరమైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అయన ఆదేశించారు. మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద వల్ల ముంపునకు గురికాకుండా డ్రైన్లు , రిటైనింగ్ వాల్స్ నిర్మించుటకు ముఖ్యమంత్రి ఇటీవల నిధులు మంజూరు చేశారని ఆయా పనులను త్వరగా ప్రారంభించాలనీ అయన అన్నారు. టెక్స్టైల్ పార్కులో పూర్తిస్థాయిలో ప్రకృతి పరంగా అల్లాదకరంగా ఉండేలా పచ్చదనం పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఉచిత బస్సు ద్వారా 120 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్ అందించామనీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర సన్నాలకు క్వింటాలకు 500 రూపాయలు అందిస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు.

కాకతీయ మెఘా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధిపై సిఎం ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబు దారిగా పని చేస్తున్నామని తెలిపారు. 80 శాతం మందికి ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు గాడి తప్పిన ఆర్థికవ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతిహామీ అమలు చేస్తామని వెనుకాడమని చెప్పారు. విద్య వైద్యం నీడ అందించాలన్నదే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మెటిక్ డైట్, చార్జీలు పెంచామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా అందించుటకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటుచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

పరకాల అసెంబ్లీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్న శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి నీ అయన అభినందించారు. టెక్స్టైల్ పార్క్ లో స్థానికులకు ఉద్యోగం ఇప్పించుటకు ప్రాధాన్యత ఇస్తామని, స్కిల్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇప్పించి టెక్స్టైల్ పార్క్ లో వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇల్లు లేని పేదవారికి నీడ కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరుకు హామీ ఇచ్చారని, మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్న మహిళలకు పారదర్శంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని అన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులకు పరిశ్రమలను ఏర్పాటు చేసి వారిని ఉపాధి కల్పించి, డ్రా పద్ధతిలో కేటాయించిన లేఔట్ ప్లాట్లలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి అన్నారు .

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఏర్పడిన సంవత్సరం కాలంలోనే ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్పోర్ట్, మెగా టెక్స్టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల వరంగల్ జిల్లా పర్యటనలో వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5000 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు.

టెక్స్టైల్ పార్కుల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం మిత్ర పథకం క్రింద రావలసిన నిధులను, ఎన్నో ఏళ్ల కెళ్ళి ఆగిపోయిన బ్యాక్ వర్డ్ రీజియన్ ఫండ్ 450 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి తరచుగా సంప్రదింపు నిర్వహించి మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిధులు రాబట్టుటకు కృషి చేస్తామన్నారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు లే వుడ్ ప్లాట్లు కేటాయించి భూ పట్టాలు అందించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్స్టైల్ పార్క్ ముంపుకు గురి కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోగా నిధులు కేటాయించి వెంటనే నిధులు మంజూరు చేసి వరద నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి కల్పన నిమిత్తం సంఘం గీసుకొండ ఇతర మండలాల్లోని మహిళలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మహిళలకు శిక్షణ కల్పించి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించాలని కోరారు. సంగెమ్ , దామెర లలో డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అయన కోరారు. టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పనలో నిరుద్యోగ యువకులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 50 గజాలు సరిపోవని 75 గజాలు పెంచుటకు హామీ ఇక్కువడం జరిగిందన్నారు. వాటిని కూడా డ్రా ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు.

టెక్స్టైల్ పార్కులో గీసుకొండ సంగెం మహిళా సమాఖ్యలో ఉపాధి అవకాశాలు ఉంటాయని శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా శాసనసభ్యులు అన్నారు.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ బహిరంగ సభలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## బోయన పల్లిలో ఆటో డ్రైవర్ల సమ్మె రోడ్డెక్కని ఆటోలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ఆటో డ్రైవర్ల సమ్మె తో ఆటోలు రోడ్ ఎక్కలేదు. మండల వ్యాప్తంగా సమ్మె నిర్వహించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు అంజయ్య, లో తోపాటు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం తీసివేసి ఆటో కార్మికుల బ్రతుకులను కాపాడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం పరిపాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి , ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికీ ఎంతోమంది ఆటో డ్రైవర్స్ మరణం చెందడం జరిగింది అదేవిధంగా మా బ్రతుకులతో ఆడుకోవద్దని రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , ఉచిత బస్సు సౌకర్యాన్ని తొలగించాలని కోరారు. ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ లు డబ్బులు కట్టలేక ఆటోలను అమ్ముకొని ఆత్మహత్య కు ఎంతోమంది పాల్పడ్డారన్నారు.



## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: కొండ శంకరయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 7: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బోయినపల్లి మండలం తడగొండ గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండ శంకరయ్య అన్నారు. ఆటోల రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంతో పాటు తడగొండలో ఆటో కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ స్కీం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికులకు సంవత్సరానికి రూ.15 వేలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులు కొండ శంకరయ్య ,ఉపాధ్యక్షులు దయ్యాల ప్రభాకర్, కట్ట రమేష్, ఎర్ర రవి, పులి పరిషరాములు, సామనపల్లి రాజు, కట్ట భాస్కర్, నవీన్, రక్షన్ ,ఎర్ర వెంకటరమణ, గులాం తదితరులు పాల్గొన్నారు.



## మాది ప్రజాపాలన... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం

### – హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్: కంది తిరుపతి రెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్టాండ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏడాది ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల రైతు రుణమాఫీ, దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్, ఫ్రీ కరెంట్, భారతదేశంలో తొలిసారి 50 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, 3,000 ఎలక్ట్రిక్ బస్సులు, శక్తి క్యాంటీన్లు, దేశంలోనే తొలిసారి నైపుణ్య వర్సిటీ, సౌత్‌లో అతిపెద్ద స్పోర్ట్స్ వర్సిటీకి శ్రీకారం, మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్, జీరో బిల్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి పథంలో పయనిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోనే హుస్నాబాద్ కు గుర్తింపు వచ్చేలా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నాడని ఆయన వివరించారు. గతంలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను ఏడాది కాలంలో చిగురుమామిడి మండలానికి వెచ్చించాడని గుర్తు చేశారు. మండలంలోని తారు రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా పనులకు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ భవనాలు, ఓపెన్ జిమ్ లు పాఠశాల అభివృద్ధికి వందల కోట్లు నిధులను మంత్రి పొన్నం మంజూరు చేశాడని తెలిపారు. అలాగే ఎన్నికల హామీలు చెప్పిన విధంగా గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి 431 కోట్లు, రెండు అగ్రికల్చర్ గోడౌన్ కోటి 20 లక్షల ను మంజూరు చేశాడని, యువత ఉపాధి కల్పన కోసం ఉద్యోగమేళా నిర్వహించి మంత్రి పొన్నం ప్రభాకర్ యువతకు అండగా నిలిచాడని కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాబుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అందే పరశురాములు, మండల యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు బోయిని వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుత్బుద్దీన్, బొడిగ పరశురాములు గ్రామ శాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్, ఎలగందుల లక్ష్మణ్, వడియాల రవీందర్ రెడ్డి, కానవేణి శివ, పీచు మల్లారెడ్డి, వంటకాల సంపత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి తాజా మాజీ సర్పంచులు శ్రీ మూర్తి రమేష్, సుద్దాల ప్రవీన్, జిల్లా రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ పోటు మల్లారెడ్డి సీనియర్ నాయకులు గజ్జల రాములు, ప్రభాకర్ రెడ్డి, కవంపల్లి సంజీవ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాణా ప్రతాప్ సింగ్, గట్టు ప్రశాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గంగారపు మహేష్‌ను సత్కరించి అభినందించిన ఒడితల ప్రణవ్ బాబు



ఇల్లందకుంట డిసెంబర్ 7 (వాయిస్ టుడే ): ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు గంగారపు మహేష్ ను శాలువతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని ఉన్నారు. యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ తను కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.




## గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 7: సీఎం కప్ 2024 క్రీడా పోటీలు పురస్కరించుకొని శనివారం రోజు బోయినపల్లి మండలం కోదురుపాక తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో కబడ్డీ, కోకో, వాలిబాల్ క్రీడలు నిర్వహించారు. కొదురుపాకలో జరిగిన క్రీడా పోటీలను పలువురు ప్రారంభించగా క్రీడాకారులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో బీమా జయశీల, యం ఈ ఓ శ్రవణ్ కుమార్ , పి ఈ టి లు, పంచాయతి కార్యదర్శి లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు..

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 7: పర్యావరణ పరిరక్షణ కోసం పరిపడే పకృతి ప్రేమికులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త మా ప్రియతమ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ లచ్చిరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకేల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ రెడ్డి, గుంటి శంకర్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ,ఐరెడ్డి మల్లారెడ్డి, ముద్దం రవి, భీమీనతిని రమేష్ ,మాజీ సర్పంచ్ చిందం రమేష్, వర్ధవెల్లి మాజీ సర్పంచ్ అరేపల్లి రాజు, నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్ ,కట్ట లింగయ్య, హైమద్ హుస్సేన్, కమలాకర్,రాజు,జగన్ తదితరులు పాల్గొన్నారు.



## మహా పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములకు స్వాగతం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 7 : కరీంనగర్ శ్రీ హరిహర అయ్యప్ప క్షేత్రంలో మహా పాదయాత్ర పూర్తిచేసుకుని తిరిగి వచ్చిన గడప నాగరాజు గురుస్వామి డి సంపత్ గురుస్వామి లకు బోయినపల్లి మండలం మాల్కాపూర్ అయ్యప్ప సంఘం అధ్యక్షుడు మల్లారపు వినోద్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగిరి చాణిక్య , రుద్రాక్ష కృష్ణ, గురుస్వామి నగరం శేఖర్, గురుస్వామి రవి నాయక్ , బొల్లు నరేందర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు

### వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

చిగురుమామిడి (వాయిస్ టుడే): కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మార్గశిర మాస శుక్లపక్ష షష్టి తిథి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మదినం కావడంతో ఆలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు పంచామృత సహిత అభిషేక పూజా కార్యక్రమాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హెూమ పూజా కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా శ్రీశ్రీశ్రీ పూజ్య గురూజీ హరమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడినది. ఇట్టి పూజా కార్యక్రమానికి భక్తులు కరీంనగర్, సిద్దిపేట్, హైదరాబాద్, సిరిసిల్ల, వేములవాడ, మంచిర్యాల, మెట్‌పల్లి, వరంగల్, హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, ఎల్కతుర్తి, కోహెడ, సైదాపూర్, బెజ్జంకి, భీమదేవరపల్లి, మానకొండూరు, అక్కన్నపేట వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వార్ల కు పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 8 డిసెంబరు 2024



## అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 7: రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో అకాల వర్షం వల్ల వరి ధాన్యం కలాలలో తడిసి పోవడం వల్ల రైతు ఆరుగాలం చేసి పండించిన పంట చేతి కచ్చిన సమయంలో కురిసిన వర్షం వల్ల ధాన్యం మొలకలు రావడం వల్ల అనేక ఇబ్బందులు రైతు గురి అవడం చాలా బాధాకరం కాబట్టి రైతుల కష్టాన్ని ప్రభుత్వం స్పందించి రైతులకు కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా విక్రయించాలని రైతుల పట్ల ప్రభుత్వం స్పందించి కాంటాలు తొందరగా చేయించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసి రంగు మారిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సబ్సిడీపై వచ్చే తాత్పాలిన్ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేద విద్యార్థులకు వరం: మంత్రి జూపల్లి

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 7: మద్నూర్ మండల కేంద్రంలో రూ. 305 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు, ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులుపాల్గొన్నారు.



## బాధితులకు సెల్ ఫోన్లు అందజేసిన ఎస్ఐ

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 7బీ కామారెడ్డి పట్టణం దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 నెలల కాలంలో బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ ద్వారా ట్రాప్ చేసి 8 మందికి అందజేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. శ్రీనివాస్, క్రాంతి కిరణ్ గౌడ్, శంకర్, సాయిలు, సుధాకర్, కనకయ్య, ప్రమోద్, గుల్మార్కు చెందిన ఫోన్లను ట్రాప్ చేసి పట్టుకున్నామన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే యాప్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



## మత్తుకు బానిస అయితే అది జీవితంలో వదులుకోని వ్యసనం..

### ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..

### చింతలపూడి హైస్కూల్లో విద్యార్థులతో మమేకమైన ఎస్పీ..

చింతలపూడి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో శనివారం "మెగా టీచర్స్ అండ్ పేరెంట్ మీటింగ్" నిర్వహించారు. దీనిలో భాగంగా, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ చింతలపూడి హైస్కూల్లో స్వయంగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే అది జీవితంలో వదులు కోలేని వ్యసనం అవుతుందని, అలాగే సెల్ ఫోను కు అలవాటు పడితే అటువంటి వ్యసనాన్ని వదులుకోవడం కష్టమవుతుందని హితవు పలికారు. అనవసరమైన విషయాల గురించి సెల్ ఫోన్ తరచుగా వాడటం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవాల్సి వస్తుందని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆకాంక్షించారు. కాగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధి అధికారులు (డీఎస్పీ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు) ఈ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో, పోలీసులు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అంశంపై విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం వంటి అంశాలను వివరించారు. మొత్తం గా జిల్లాలో మెగా టీచర్స్ అండ్ పేరెంట్ మీటింగ్ విజయవంతం అయింది.

# నిజాం సాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం

### పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

### టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 7: వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ొ% ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు

ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సేవ రత్న అవార్డు అందుకున్న శంకరమ్మ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 7బీ కొత్తగూడెం అంతర్జాతీయ సామజిక వేత్తల దినోత్సవ వేడుకలను 7వ తేదీ శనివారం జాతీయ ప్రతిభా పురస్కారాల వేడుక విజయవాడ గాంధీనగర్ లో గల హొటల్ ఐలాపురం ప్రక్కన గల ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ 1 వ ఫ్లోర్ నందు అద్దంకి రాజా పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురస్కార గ్రహీతలకు అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తు సామాజిక కార్యక్రమాలు పాల్గొంటున్న బడికల శంకరమ్మ సేవా రత్న అవార్డు అందుకోవడం జరిగింది .. ప్రస్తుతం వారు రామవరం యుపిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్నారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్ బాద్ గ్రామంలో ఉండే శేంకరమ్మ సేవా రత్న అవార్డు విజయవాడలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ సేవ రత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇది నా బాధ్యతను మరింతగా పెంచిందని ఇంకా సామాజిక కార్యక్రమాలలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని శంకరమ్మ తెలియజేసినరు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులు సభాధ్యక్షులు ఎం బాలగంగాధర్ తిలక్ ,పూర్వ కార్యదర్శి మీడియా అకాడమీ .జ్యోతి ప్రజ్వలన వెన్నం శ్రావణి. ఎండి శ్రావణి మీడియా, ప్రత్యేక ఆహ్వానితులు చప్పడి రాజశేఖర్ .కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ టిడిపి సెల్ టిడిపి సెంట్రల్ ఆఫీస్ ,డి సెరిల్ రీచ్డ్ .డైరెక్టర్ యూత్ ఎంపవర్మెంట్ విజయవాడ ,సుశీల్ కుమార్. ప్రముఖ సామాజికవేత్త వ్యవస్థాపకులు సంరక్ష సొసైటీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



వాయిస్ టుడే డిసెంబర్ 7( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం పెద్ద బోయిని పోచయ్య ఆక్సిడెంట్ కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పెద్ద బోయిని ఎల్లం నారని మదరి చెక్కలి నర్సింలు మహేష్ వున్నారు.

## నేడే TSUTF భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 7: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభలు నేడు కొత్తగూడెం క్లబ్ లో 9 గంటలకు బైక్ ర్యాలీతో ప్రారంభమవుతాయి. బైక్ ర్యాలీ అనంతరం 10 గంటలకు ప్రారంభ సభ ఉంటుంది. ప్రారంభ సభలో ప్రారంభ సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి హాజరవుతున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ప్రతినిధుల సభ 2 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతినిధుల సభలో కార్యకలాపాల నివేదిక చర్చ ఆమోదం అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం రాజయ్య ప్రధాన కార్యదర్శి డి. తావూరియా ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కిషోర్ సింగ్ ఎన్ కృష్ణ జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి కి అద్దం పట్టేలా మ్యూజియం ఏర్పాటు

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం, డిసెంబర్ 07 (వాయిస్ టు డే): గిరిజన తెగలకు సంబంధించి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసి వారి యొక్క కళాకృతులు అమ్మకాలు చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి మ్యూజియంను అన్ని హంగులతో తయారు చేయడానికి జరుగుతున్న పనులు ఈనెల చివరికి పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం అభివృద్ధికి జరుగుతున్న పనులు, మట్టి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆచార, వ్యవహారాలు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు వారి యొక్క సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు తయారుచేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే యాత్రికులకు అందించడానికి నిర్మాణం చేపడుతున్న కుటీరాలు మరియు పిల్లలు సరదాగా ఆడుకోవడానికి క్రీడాస్థలం ఏర్పాట్ల పనులు మరియు బోటింగ్ సౌకర్యం కొరకు పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. యాత్రికులు గిరిజనులకు సంబంధించిన వివిధ కళాకృతులతో సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, అలాగే బయటివారు మ్యూజియం వచ్చే జనాలకు వివిధ రకాల ఆహార పదార్థాలు అమ్మకాలు జరుపుకోవడానికి వారికి సపరేటుగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మ్యూజియం వెనుక భాగాన వెదురు యొక్క ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. అలాగే గిరిజనుల యొక్క పాతకాలపు వేటాడే వస్తువులను మరియు ఆర్చరీ, ఇతర వస్తువులు చిన్నపిల్లలు ఆడుకోవడానికి అణువుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సులభంగా తెలిసే విధంగా మ్యూజియం ఎంట్రెన్స్ నుండి మ్యూజియం వరకు పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లు అమర్చాలని చూపరులకు కనువిందు కలిగేలా మ్యూజియంను అందంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.

అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి యాత్రికులకు అనుకూలంగా ఉండేలా గిరిజన వంటకాలు తయారు చేసే మట్టితో కట్టే వంట ఇల్లు, ప్లాంటేషన్ ఏర్పాట్లు, కూర్చోవడానికి కుర్చీలు, సోఫాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ఏర్పాట్ల పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, మట్టి, వెదురుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసే డిజైనర్లు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానంలో నిలవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గ్రంధం సునీత

## పండుగ వాతావరణంలో టీచర్స్ పేరెంట్స్ సమావేశం




రాజమహేంద్రవరం, డిసెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి విద్యార్థి పట్టుదలతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గ్రంధం సునీత పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, డీఈవో కే వాసుదేవరావు, డిఎల్ఎస్ఏ కార్యదర్శి కే.ప్రకాష్ బాబు , విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాల్గొని జ్యోతి ప్రజ్వలంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తు వారిలో ఉన్న నైపుణ్యత, క్రీడల పట్ల వారికి ఉన్న అభిలాష తెలుసుకునేందుకు ఇది చక్కని వేదికని పేర్కొన్నారు. నేను కూడా పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోని విద్యని అభ్యసించానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యత ఉండదనే భావన ఉందని, అది విడనాడి విద్యార్థులు కృషి పట్టుదలతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించడం ద్వారా ఉన్నత స్థానాల్లో నిలుస్తారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం పెట్టారని, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 988 ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటి సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మీ పిల్లలు గురించి తెలుసుకునేందుకు ఇదో చక్కటి వేదిక గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థుల్లో విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంచడం చాలా ముఖ్యం అన్నారు. ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పరస్పరం అభిప్రాయ పంచుకోవాల్సి ఉంటుందన్నారు.వారీ అవసరాలు గుర్తించడం , వారికి నీతి నిజాయితీ కలిగి ఉండడంలో సమాజానికి ఉపయోగపడే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. చేపట్టాలన్నారు. నేటి ఆధునిక కాలంలో తల్లితండ్రులు ఇద్దరు ఉద్యోగాలు చేస్తూ, పిల్లల పర్యవేక్షణా పై దృష్టి పెట్టడం లేదన్నారు. సాంకేతికత, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం ఎక్కువ అయిందన్నారు. నిరంతరం వారిని పరిశీలన చెయ్యడం, వారికీ వారి అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించడం గురువుల, తల్లితండ్రుల బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు వారి ఎదుగుదలకు తల్లిదండ్రులకు ఇది మంచి వేదిక అని అన్నారు. గంజాయి, డ్రగ్స్, నేరాలు వైపు వారి దృష్టి మరలకుండా, మైనర్ బాలికల పట్ల ప్రవర్తన మంచిగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పించాలన్నారు. స్త్రీలు, మైనర్ బాలికల పట్ల సత్ప్రవర్తంతో ఉండే విధంగా విద్యార్థులకు సూచించాలన్నారు. ప్రతిరోజూ తల్లిదండ్రులు వారి పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాన్ని గ్రహిస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కే. ప్రకాష్ బాబు, జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు, డిప్యూటీ డిఇఓ దీలిప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మల్లేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు కందికొండ రమేష్, సిడిపిఓ, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ముదగల ముత్తయ్య

**అధికార ప్రతినిధిగా నార్లపాటి ప్రసాద్ మాదిగ ఎంపిక..**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత విస్సంపల్లి వెల్లడి..**

జంగారెడ్డిగూడెం, టీ నర్సాపురం, డిసెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి నరసాపురం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ముదగల ముత్తయ్య మాదిగ, మండల అధికార ప్రతినిధిగా నార్లపాటి ప్రసాద్ మాదిగ ఎంపికైనట్లు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ వెల్లడించారు. టీ నర్సాపురంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నేత పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బయ్యారపు రాజేశ్వరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెరెల్లి ఎలీషా మాదిగ ఆధ్వర్యంలో టీ నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన ముదగళ్ల ముత్తయ్య మాదిగ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నియమించినట్లు చెప్పారు. అలాగే టి నరసాపురం గ్రామానికి చెందిన నార్లపాటి ప్రసాద్ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా నియమించినట్లు విస్సంపల్లి సిద్దు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగుర వేయాలని, అన్ని గ్రామాలలో జెండా దిమ్మలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా చదువుకున్న యువత ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వైపు ఆకర్షితులవుతున్నారని ఎమ్మార్పీఎస్ అభ్యున్నతికి పాటుపడేందుకు వారంతా సంసిద్ధులుగా ఉన్నారని పేర్కొంటూ, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కృషి చేస్తాం అంటున్నట్లు సిద్ధూ మాదిగ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడె ఎమ్మెస్ పి పట్టణ అధ్యక్షులు బొడ్డపాటి పండు మాదిగ,ఎం ఎస్ పి జంగారెడ్డిగూడెం మండల నాయకులు తుట్టి ఈశ్వరరావు దొర, చెప్పుల ఏసు, పేరయ్య,నార్లపాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకే కేటాయించాలి

## సీపీఎం నేత గడ్డం స్వామి డిమాండ్



భద్రాచలం, డిసెంబర్ 07 (వాయిస్ టు డే): భద్రాచలంలో అర్హులైన పేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలనీ ఆయన కోరారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలనీ సూచించారు. ప్రజలకు తగు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు హడావిడిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని గడ్డం స్వామి అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులతోపాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని విమర్శించారు. అపోహలకు, సందేహాలకు తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయించాలని స్వామి డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి: SFI

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోతు వినోద్ కుమార్

సూర్యాపేట: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి. శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. ముందస్తు అడ్మిషన్ చేసుకున్న వారికి ఫీజు డిస్కౌంట్ అని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు, మార్కుల ర్యాంకుల కోసం విద్యార్థులను అదనపు స్టడీ హవర్స్ అంటూ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి అని అన్నారు, రాష్ట్రంలో నారాయణ శ్రీ చైతన్య కాలేజీలో వరస ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు, జిల్లాలో కళాశాల అనుబంధంగా రెసిడెన్షియల్ లో కళాశాలలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదన్నారు, అలా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గిరిబాబు శ్రీను రాము అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 7 : శనివార న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రామవరం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని అలాగే ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రామవరం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ వారి బృందాన్ని అభినందించడం జరిగింది.

ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం మరియు ఎండాకాలంలలో వారు బస్ వచ్చేవరకు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయ మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను శ్రీ ఇంక్లైన్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఈ స్థలమునందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధిగా కే.శేషశ్రీ, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహన్, ఎం.వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరిముల్లా, ఎం. మురళి, వి.శ్రీనివాసరావు, అచ్యుత రామయ్య ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి లోని సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 7: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ , హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెంలో ఖాళీగ ఉన్న స్టెనో, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు సింగరేణి ఉమెన్స్ కాలేజీ, కొత్తగూడెంలో ఆదివారం నాడు రాత పరీక్షను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయబడినట్లు తెలిపారు.పరీక్షను సవ్యంగా నిర్వహించేందుకు చైర్మన్ న్యాయ అధికార సంస్థ కార్యదర్శి బి.రామారావు స్వయంగా పరీక్షా కేంద్రమును శనివారం పర్యవేక్షించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 7 : మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఏఈ శివలాల్,సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హెచ్ ఐవీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..




కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 7: దోమకొండ. ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకుని హెచ్ఐవీ రహిత సమాజాన్ని నిర్మించాలని దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దోమకొండలో శనివారం వై.ఆర్.జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... హెచ్ఐవీ నిర్మూలనలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటీసీ కౌన్సిలర్ మేక నాగరాజు మాట్లాడుతూ.. ఐసీటీసీ, ఏఆర్టీ సేవల గురించి వివరించారు. హెచ్ ఐవీ గురించి అందరూ చర్చించి, అవగాహన పెంచుకోవాలన్నారు. లింక్ వర్కర్ స్కీం ద్వారా గ్రామంలో అందిస్తున్న సేవలను లింక్ వర్కర్ బాలకిషన్ వివరించారు. హెచ్ ఐవీ ఎలా వ్యాప్తిస్తుందనే విషయాలను తెలిపారు. హెచ్ ఐవీ కి నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్, మాజీ ఎంపిటీసి నల్లపు శ్రీనివాస్, పీజీ హెచ్ ఎం శరత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీ కాంత్, ఐకేపీ ఏపీఎం రాజు, సీసీలు రమేష్, రామక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, నాయకులు మధుసూదన్, లింగం, రాములు,అంజయ్య, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఐకేపీ వీవోఏలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై నిర్దిష్టమైన ప్రకటన చేయాలి

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

రామకృష్ణాపూర్ డిసెంబర్ 7 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై నిర్దిష్టమైన ప్రకటన చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సివిక్ కార్మికుల అడ్డా లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఏర్పడితే నెల రోజుల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని ప్రకటించారని అన్నారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి ఏడాది కాలం పూర్తవుతుందని కానీ కార్మికులకు ఇచ్చిన హామీ మాత్రం నీళ్ల మూటగానే మిగిలిపోయిందని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విషయంలో గత పాలకుల అడుగుజాడల్లోనే ఈ పాలకులు నడుస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలోకి నేడు కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని అన్నారు. డిసెంబర్ 9 లోగా వేతనాలు పెంచకుంటే 10న ప్రజాభవన్ కు రావడమే కాదు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను పోరాట కేంద్రాలుగా మార్చుతామని, మరో ఉద్యమానికి సైతం సిద్ధమైతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంపత్, వెంకటేశ్వర్లు, అరుణ్, నరేష్, లక్ష్మీ ,అనిత, శారద, విజయలక్ష్మి, పాల్గొన్నారు.



## విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

### అక్కపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..

### "డ్రగ్స్ వద్దు బ్రో" బ్రోచర్ ఆవిష్కరణ..

అనకాపల్లి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని స్కూలులలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ లను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న గవర్నమెంట్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా దూరంగా ఉండాలని హితవు పలికారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే ప్రత్యేక నినాదం తో పోస్టర్లను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనం అవుతాయని ఎస్పీ అన్నారు.మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మత్తు పదార్థాల పై మరియు సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మహిళా భద్రత, రోడ్డు భద్రత మరియు ఇంటి భద్రతపై అవగాహన కల్పించారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని ఎస్పీ హితవు పలికారు. యువత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి అని ఎస్పీ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల పై సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. అలాగే ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930నెంబర్ కి కాల్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ డిఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజినల్ అధికారి శ్రీమతి ఎం శ్రావణి , అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ , ఎస్సై లు వి సత్యనాయరణ ,డి. ఈశ్వరరావు మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్, పూర్వ విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ జి.రాజు



రామకృష్ణాపూర్ డిసెంబర్ 7 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎంకప్ మండల స్థాయిక్రీడా పోటీలు మందమర్రిలో నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని మున్సిపల్ కమిషనర్ జి.రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్ వాలీబాల్, కబడ్డీ, కోకో, యోగ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆసక్తి గల యువ క్రీడాకారులు పురుషులు, స్త్రీలు తమ యొక్క పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, మండల స్థాయిలో నిర్వహించే ఈ పోటీలు ఈనెల 10 నుంచి 12 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.వివరాలకు 6300 128054 సంప్రదించాలన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న భారీ వాహనాలు పట్టివేత




వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం) డిసెంబర్ 07:సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులోని గద్దల వాని పల్లి నుంచి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలిస్తున్నభారీ వాహనాలు (జేసీబీ టిప్పర్)కోహెడ పోలీసులు,రెవిన్యూ అధికారులు నమ్మకమైన సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండాశనివారం ఉదయం జేసీబీ తో రెండు టిప్పర్లలో రోడ్డు పనులకు మట్టి ని తరలిస్తు న్నారు .స్థానికుల పిర్యాదుతో సంఘటన స్థలానికి వచ్చిన అధికారులు ఒక టిప్పర్ ని పోలీస్ కోహెడ స్టేషన్ కు తరలించారు.మరో టిప్పర్ అధికారులకు చిక్కకుండ వెళ్ళిపోయింది.కాగా సంఘటన స్థలంలోనే పుక్లైన్ ఉంది అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న గుత్తేదారు పై చట్టరీత్యా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బంగారు నగల కోసం మహిళపై కత్తితో దాడి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 7: నవాబుపేట్ బీ ఆభరణాలను ధరించిన మహిళా పై ఉన్న బంగారు ఆభరణాలకు పాలుపడ్డారు ఆగంతకుడు మహిళ గొంతుపై కత్తితో దాడి చేశాడు.ఈ సంఘటన శనివారం నవాబుపేట మండలం,ఫతేపూర్ మైసమ్మ అటవీ ప్రాంతంలో జరిగింది.నగలు ధరించిన ఒక మహిళను కూచూర్ గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి ఒక పక్క ప్లాన్ ప్రకారం అడవిలోకి తీసుకువెళ్ళి ఎవరూ లేరని గ్రహించి ఆ మహిళ గొంతుపై కత్తితో దాడి చేయగా,ఆ మహిళ అరవడంతో నవాబుపేట్ నుంచి మహబూబ్నగర్ వెళ్లే బాటసారిలు కేకలు వినిపియ్యడంతో దుండగుని వెంబడి వెళుతున్న వాహనదారులు గమనించి మహిళను కాపాడి అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న నవాబుపేట పోలీసులు నిందితుడు కరుణాకర్ రెడ్డి ని అదుపులోకి తీసుకున్నారు.జరిగిన సంఘటనపై నవాబు పేట్ ఎస్ ఐ విక్రమ్ పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి దర్యాప్తు చేపడుతామని తెలిపారు

# ప్రతి ఊరులో బెల్ట్ షాప్‌లు

- దర్జాగా రోడ్డులకు ఇరు వైపులా ఏర్పాటు
- ప్రభుత్వ ఆమోదిత మద్యం బార్‌లకు భారీ నష్టం
- పట్టించుకోని అధికారులు



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల వ్యాప్తంగా ప్రతి ఊరు లో మద్యం బెల్ట్ షాప్ లు విచ్చల విడిగా ఏర్పాటు చేసారు ,మద్యాన్ని మరియు అక్రమ మార్గంలో కల్తీ మద్యం తెచ్చి కూడ అట్టి బెల్ట్ షాపులలో అమ్ముతు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు జోరుగా గ్రామాలలో చర్చ సాగుతుంది, కాగ బెల్ట్ షాప్ ల వలన మద్యం గ్రామ లలో గల ప్రతి కాలనీలలో అందుబాటులో ఉండడం వలన ప్రజల సంపాదన మొత్తం బిర్ లకు విస్కీ లకు వైన్ లకు రాంబ్ లకు కేటాయిస్తూ మద్యనికి బానిసలుగా మరి బంగారం లాంటి జీవితాన్ని బజారు పలు చేసుకుంటున్నారు

### ప్రభుత్వ ఆమోదిత బార్ల కు భారీ నష్టం

గ్రామాలలో సిట్టింగ్ లు పెట్టి మరి బెల్టు షాపులలో మధ్య మాంసహరలను విక్రయించడం వలన భారీగా ప్రభుత్వ అనుమతి ఉండి ప్రభుత్వ నికి పన్నులు చెల్లించే బార్లకు నష్టం వాటిల్లుతుంది లక్షలాది డబ్బులు ఖర్చు పెట్టి ప్రభుత్వ అనుమతి తీసుకొని బార్లు పెడితే బెల్టు షాపులు మద్యం సిట్టింగ్ లా వలన బార్ల కు వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గి నష్టం వస్తున్నట్లు సమాచారం.

### చర్యలు శూన్యం

గ్రామాలలో విచ్చల విడిగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించ కుండ సిట్టింగ్ లు పెట్టి మరి మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లుగా ఉండడం వెనుక అనేక అనుమానాలు తలెత్తున్నాయి. ప్రభుత్వం బెల్ట్ షాప్ ల నిర్వహణ పట్ల సీరియస్ గా ఉన్నప్పటికి అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటో ఆ లో" గుట్టు లోగిళ్ల కే ఎరుక".



## అంతర్జాతీయ బ్రౌన్ బెల్ట్ సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులను సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే

మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారం ఇటీవలే జరిగిన అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ కు జె కె ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల నుండి జపాన్ బ్రౌన్ బెల్ట్ పరీక్షకు ఎంపికైన మెట్ పల్లి మండలం కేంద్రానికి చెందిన 9 మంది కరాటే విద్యార్థులకు జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించినా బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులు బి శ్రీదీప్య ఎస్ హర్శిని వి శ్రీకృప బి.రోహిత్ వి.శ్రీనిధి ఏ కృతిక్ బి చైతన్య బి.హిరణ్య జి శ్రీకేష్ లకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మెట్ పల్లి లో సంజయ్ గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బెల్టులు పథకాలు విద్యార్థులకు అందజేసారు. అనంతరం కరాటే మాస్టర్లు జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ కరాటే శిక్షకుడు వంశీ నాయుడు నవీన్ పవణ్ కళ్యాణ్ లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ సురేందర్ శివా అరుణ్ అల్రౌండర్ గంగాధర్ కరాటే శిక్షకులు వంశీనాయుడు నవీన్ పవణ్ కళ్యాణ్ విశ్వతేజ విశ్వంత్ కరాటే విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి విద్యార్థిని నీ క్షేమంగా ఇంటికి చేర్చిన పోలీస్ అధికారులకు సన్మానం కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి పట్టణం లోని ఓ ప్రైవేట్ పాఠశాల హాస్టల్ నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన విద్యార్థిని నీ క్షేమంగా ఇంటికి చేర్చిన మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి పోలీస్ అధికారులను శనివారం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బాలిక చదువులో వెనుకపడటంతో పాఠశాల యాజమాన్యం తల్లి తండ్రులకి తెలుపకుండా వెళ్లిపోవడంతో పిర్యాదు తీసుకున్న 24 గంటల్లో విద్యార్థిని తల్లి తండ్రులకి అప్పజెపడంతో బాలిక కథ సుఖాంతం అవ్వడంతో అందరూ ఊపిరి పిల్చుకున్నట్లైందని అన్నారు.. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మహమ్మద్ జాకీర్ పర్రే కైలాష్ అరుణ్ నగేష్ లు పాల్గొన్నారు.

## ఎల్ ఎల్ బి పూర్తి చేసి పట్టా పొందిన తండ్రి కూతురు నూతన అడ్వకేట్ లను అభినందించిన పలువురు సీనియర్లు



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఎలిగేటి శ్రీనివాస్ మరియు కూతురు ఎలిగేటి కావ్య ఇద్దరు ఒకేసారి ఎల్ ఎల్ బి డిగ్రీ పూర్తి చేసి పట్టా పొంది ఒకే రోజు తెలంగాణ బార్ కౌన్సిల్ హైదరాబాద్ లో అడ్వకేట్ లుగా ఎన్రోల్ మెంట్ పొందడం విశేషం కావ్య ప్రతిష్టాత్మక న్యూ ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బి పట్టా పొందగా తండ్రి శ్రీనివాస్ శాతవాహన యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ బి పట్టా ఒకే సారి పొందారు వీరిని పట్టణంలోని ప్రముఖులు వ్యాపారస్తులు పలువురు అభినందించారు .

## ప్రొసీడింగ్ పత్రం అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..



జగిత్యాల్ జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని గుండంపల్లి గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ ద్వారా మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

## డాక్టరేట్ అందుకున్న బోదనపు నటరాజ్




రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనేట్ మెంబర్ డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్ గారి చేతులమీదుగా అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్ట కృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ ను అందించడం జరిగింది. చిన్నతనం నుండే పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం,ఎం.ఏ. తెలుగు,ఎం.ఏ.సమాజ శాస్త్రం, బి.ఇడి.,ఎం.ఇడి.,ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ,అటు కళలోను,ఇటు కులవృత్తిలోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు సామాజిక చైతన్య గీతాలు,ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా,పాటలు ఆలపిస్తూ గాయకుడిగా,లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా,కళాశాలలో ఉపన్యాసకులుగా,వృత్తి కళాకారునిగా,చిత్రకారునిగా,బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు,ఉపన్యాసకులు, మేధావులు,గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ,అభినందనలు తెలియజేశారు.

# ఉద్యమ బాటసారికి అక్షర నివాళి..

### అక్షర శ్రామికుడు జలగం సోమశేఖర్

### చిన్నవంగర గ్రామంలో ఆయన స్థూపావిష్కరణ సభ



**పెద్దవంగర, డిసెంబర్ 8: విప్లవ వనంలో ఎర్రకలువై.. పీడిత ప్రజలకు అండ దండలై.. పోరుబాటలో అక్షర శ్రామికుడై నిలిచిన పోరాట యోధుడు జలగం సోమశేఖర్ ఇటీవల కాలం చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్న వంగర గ్రామంలో శనివారం స్థూపావిష్కరణ సభ నిర్వహించారు. కామ్రేడ్ సోమశేఖర్ అలియాస్ శేఖర్ జ్ఞాపకార్థం ఆయన పేరిట స్థూపం ఆవిష్కరించారు. స్థూపావిష్కరణ అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమ నేతలు పాల్గొని ఉద్యమ బాటసారి గురించి ప్రసంగించారు.**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో పీడీఎస్ యూ మాజీ రాష్ట్ర నేత, దివంగత జర్నలిస్టు జలగం సోమశేఖర్ స్థూపాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సీపీఎం రాష్ట్ర నేత బొజ్జ భిక్షమయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత నున్నా అప్పారావు, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మంగళంపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం నున్నా అప్పారావు అధ్యక్షత నిర్వహించిన సభలో సీపీఎం రాష్ట్ర నాయకుడు బొజ్జ బిక్షమయ్య మాట్లాడుతూ.. పీడీఎస్ యూ లీడర్ గా శేఖర్ తనకు పరిచయమని, విద్యారంగ సమస్యలపై తొర్రూరుతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన అనేక ఆందోళనలకు ఆయన నాయకత్వం వహించాడని గుర్తు చేశారు. టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సోమారపు ఐలయ్య మాట్లాడుతూ..దళితులంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం కొట్లాడాలని అంబేద్కర్ చూపిన బాటలోనే శేఖర్ నడిచాడని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కుల సాధన కోసం ఆయన విప్లవపార్టీల్లో పని చేశాడని గుర్తుచేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత నున్నా అప్పారావు మాట్లాడుతూ.. పీడీఎస్ యూలో పని చేస్తున్న క్రమంలో శేఖర్ పోరాట పటిమ, ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. పెద్దవంగర ఎంపీపీలు ఈదురు రాజేశ్వరి, ఎర్ర సబిత మాట్లాడుతూ.. దళిత, పీడిత, కార్మిక, కర్షక, విద్యార్థుల, బహుజనల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అలాగే చిన్నవంగర గ్రామ అభివృద్ధికై తన తల్లి లక్ష్మి సర్పంచిగా గెలిపించుకొని గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర వెంకన్న మాట్లాడుతూ.. శేఖర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ తల్లి, చిన్నవంగర మాజీ సర్పంచ్ జలగం లక్ష్మీ, సతీమణి సునీత, సోదరుడు చంద్రశేఖర్, గాయకుడు గిద్దె రామనర్సయ్య, బంధు మిత్రులు అయిలయ్య, వెంకన్న, వెంకటరమణ, నగేష్, లక్ష్మారెడ్డి, అందె యాకయ్య తదితరులు పాల్గొన్నారు.